నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం 18 ఫిబ్రవరి 2026 | పేజీలు 8



## సీఎం దృష్టికి ఎస్‌ఎన్‌పాడు సమస్యలు

### నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

### చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబును మంగళవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసిన ఆయన నియోజకర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న పలు పెండింగ్ పనులు గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. బీఎన్ విజయకుమార్ విజ్ఞప్తులపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.





అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విశాఖపట్నం ఐఎన్ఎస్ డేగా ఎయిర్‌పోర్టులో పుష్పగుచ్ఛం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా స్వాగతం పలికిన అనంతరం డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దంపతులతో విశాఖ జిల్లా ఇంఛార్జి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కొద్దిసేపు ముచ్చటించారు.

## దగాపడ్డ రాష్ట్రానికి దశాదిశ బడ్జెట్

### సమర్థ నాయకత్వానికి బ్రాండ్ 'సిబిఎన్'

### గత వైసీపీ తప్పిదాలను సరిచేస్తూ కూటమి సుపరిపాలన

### అసెంబ్లీలో బడ్జెట్‌పై ప్రసగించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌పై సభలో ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసలు. దగాపడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దశాదిశ చూపి ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశల ఆకాంక్షలను ఆవిష్కరించే దార్శనిక నేత చంద్రబాబు ఉక్కు సంకల్పానికి ప్రత్యేకంగా నిలిచే.. భవిష్యత్తు మార్గదర్శిని ఏపీ బడ్జెట్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ వేదికగా బడ్జెట్‌పై సుదీర్ఘంగా ప్రసంగించారు. గత వైసిపి ప్రభుత్వం తప్పిదాలను ఎత్తిచూపి భవిష్యత్తు తరాల ఆశాజ్యోతి సీఎం చంద్రబాబు ఆలోచనలు, సమర్థత, పారదర్శకత, అభివృద్ధి విజన్‌ను వివరించారు. గత వైసిపి ప్రభుత్వ అహంకారం, అధికార దుర్వినియోగం, స్వార్థం, బాధ్యతరాహిత్యం, అసమర్థతను సభ సాక్షిగా కళ్ళకు కట్టినట్లు చూపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై

మిగతా 6లో

మానవ, జీవావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ నిషేధం ప్రకటనలకే పరిమితమైంది. అధికారులు తూతూమంత్రంగా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారే కాని ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై కఠినచర్యలు తీసుకోవడం లేదు. వీధులు, డ్రెయిన్లు, ఖాళీ స్థలాలు ఇలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ పదార్థాలతో నిండిపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం వల్ల మనకే కాదు పర్యావరణానికి కూడా నష్టమనే కనీస స్పృహ లేకుండా తమ అవసరం తీరిందా లేదా! అని మాత్రమే జనం చూసుకుంటూ విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ విషేధ ప్రకటనలతో సరిపెట్టకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వినియోగం, విక్రయాలపై అటు ప్రజలు, ఇటు వ్యాపారుల్లో చైతన్యం తెచ్చి ప్లాస్టిక్ కానరాకుండా చేయాలి. దీని కోసం ఒంగోలు నగరంతో పాటు, పట్టణాల్లో ప్లాస్టిక్‌పై సమరం చేయాలి.

# మార్పు రావాలి మనం మారాలి?!



- అంతటా ప్లాస్టిక్ మయం.. నిషేధంపై నిర్లక్ష్యం
- ప్రకటనలకే పరిమితమైన చర్యలు
- నానాటికీ పెరిగిపోతున్న ప్లాస్టిక్ బంధం
- వినాశకరమైనా యథేచ్ఛగా వినియోగం
- మొక్కుబడి తనిఖీలకే అధికారులు మొగ్గు
- నిషేధం మాటున యథావిధిగా వ్యాపారం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆధునికత.. సంప్రదాయ పద్ధతులకు తిలోదకాలిచ్చింది. గతంలో మనం వినియోగించే ప్రతి వస్తువు... పర్యావరణ హితమైనదే. అంతేగాక జీవావరణానికి ఏ మాత్రం హాని కలిగించేది కాదు. అయితే ప్రస్తుతం పర్యావరణానికి కాదు... జీవావరణానికి కూడా పెనుముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ అనేది మానవుడు మనుగడ సాగించలేని స్థితికి చేరాడు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు ప్లాస్టిక్ పైనే ఆధారపడుతున్నాడు. ప్లాస్టిక్ వినియోగం ఆందోళనకర పరిస్థితికి చేరుకుంది. ఏ వస్తువు కోసమైనా బజారు వెళ్లి, ఆహార పదార్థాలు,



ఇతర వస్తువులు తెచ్చుకుంటున్నారు. దుకాణదారులు కూడా వ్యాపారం కోసం కవర్లను వినియోగిస్తున్నారు. ప్రజలు వాడిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు రహదారులకు ఇరువైపుల, మురుగుడ్రైన్లలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయి. క్యారీబ్యాగు వాడకం పెరిగిన కారణంగా భూసారం కూడా తగ్గి

మిగతా 6లో

### ఆహారం.. విషం

హోటళ్లు, కర్రీ పాయింట్లలో వేడి వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలోనే ఇస్తున్నారు. ప్లాస్టిక్ వస్తువుల్లోని వేడి పదార్థాల వల్ల బయాస్టిక్, డయాస్టిన్ అనే విష పదార్థం వెలువడి ఆహార పదార్థాల్లో కలిసి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ పదార్థాల వల్ల జ్ఞాపకశక్తి సన్నగిల్లుతుంది. కేన్సర్ వ్యాధికి కారణమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



7 లో...

## శ్రీకాళహస్తికి చీరాల భక్తురాలి కానుక

120 రోజులు శ్రమించి అరుదైన చీర తయారీ

నేడు శ్రీ జ్ఞాన ప్రసూనాంబికాదేవికి చీరను సమర్పించనున్న చుండూరి సరస్వతి





6 లో...

## పొంచి ఉన్న ప్రమాదం.. తప్పని ప్రయాణం

చీరాల ఫైర్ ఆఫీస్ రైల్వేగేట్ వద్ద నిత్యం ప్రమాదాల ముప్పు

ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యంపై స్థానికుల ఆగ్రహావేశాలు

శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్



## బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

సూర్య
www.suryaa.com
ప్రకాశం మార్కాపురం బాపట్ల

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

సమాజానికి రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన శిక్షణ, సమావేశ మందిరాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. విపత్కర పరిస్థితులలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిష్ణాతులైన వారిని రెడ్ క్రాస్ సంస్థ సిద్ధం చేస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయాలు, ప్రాణాపాయ పరిస్థితిలలో ఉన్న ప్రజలను కాపాడటమే రెడ్



క్రాస్ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడానికి నిష్ణాతులైన యోధులను సిద్ధం చేయడం అభినందనీయమన్నారు. సంస్థ సేవలు మరింత విస్తృతం కావాలన్నారు. నెల రోజుల్లో నాలుగు పర్యాయాలు శిక్షణలు ఇవ్వడానికి రెడ్ క్రాస్ ప్రణాళికతో పనిచేస్తుందన్నారు. 60 మందికి సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు శిక్షణలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహాసిల్దార్ షాలీమా, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, నాయకులు శివన్నారాయణ, రమణబాబు, చీరాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని వైఎన్ఓ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పీహెచ్సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో...

పర్చూరు, మేజర్‌న్యూస్: నులిపురుగుల నివారణ దినోత్సవం భాగంగా పర్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 45 అంగన్వాడి కేంద్రాలు 20 ప్రాథమిక పాఠశాల 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 19 నుండి 20 సంవత్సరాల విద్యార్థులకు నులి పురుగు నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలు .పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.పి..పృద్విరాజ్, ఎంపీహెచ్. తాల్లూరి సుధాకర్ సిహెచ్ ఓ వరలక్ష్మి, ఉపాధ్యాయులు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో...

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో శ్రీ వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను తహశీల్దారు ఏవియస్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా దుద్దుకూరు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒక సారి పిల్లలకు నులిపురుగుల మందులు ఇచ్చి వాటిని నివారించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని దీనివల్ల పిల్లల్లో రక్తహీనతను నివారిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని నార్నె సమత, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్‌వాడి కేంద్రంలో...

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పావులూరు సెక్టారు పరిధిలోని భీమవరం-1 అంగన్‌వాడి కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలకు ఇంకొల్లు సి.డి.పి.ఓ జి.సులోచన రాణి మాత్రలు పంపిణీ చేశారు. ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు టీచర్లు దగ్గరుండి మాత్రలు మింగించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆర్.వాణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామానికి చెందిన కొనకాల గోపి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొనకాల గోపిని మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మంగళవారం ఆయన నివాసానికి



వెళ్లి పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అదేవిధంగా అదే గ్రామానికి చెందిన గుత్తా(రెస్టారెంట్)గోపి(55)ఇటీవల అనారోగ్య సమస్యల కారణంగా మరణించారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు వారి కుటుంబాన్ని పరామర్శించి,మృతుని చిత్రపటం వద్ద నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు,నూతక్కి దినకర్ బాబు భట్టిప్రోలు మండలం మరియు గ్రామ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గుళ్ళపల్లి గ్రామానికి చెందిన కామినేని అచ్చయ్య సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో పోస్ట్ మర్డర్ అనంతరం మంగళవారం అంతిమ యాత్ర కుటుంబ సభ్యులు నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ ఆదేశాలతో ఆయన మట్టి ఖర్చులు నిమిత్తం తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకాల రవికిరణ్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు



తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, కాటూరి నాగేశ్వరరావు, కాటూరి కొండలు, మోర్ల సీతారామయ్య గౌడ్, పేరం శంకర్, వీరంకి వెంకట శివ, లుక్క రామకృష్ణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి పదివేల అరటి పండ్ల పూజ

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం మాఘ బహుళ అమావాస్య ధనిష్ట నక్షత్రం మంగళవారం స్వామివారికి కదలి ఫలార్చన పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది .ఒంగోలుకు చెందిన బంధకవి



ప్రవీణ్ ధర్మపత్ని మధుమాలతి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం ,అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేద పండితులు అర్చకులు ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షణ వినాయక స్వామి వారికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి జీవద్వజ ఉష్ణ వాహనానికి నారికేల ఫల సమర్పణ జరిగి నాయి. తదుపరి గణపతి పూజ 11 ఆవృతాలుగా దేవస్థానం వేద పండితులు అర్చకులు దహస్తరణ పూజా కార్యక్రమం నిర్వహించి నారు.ఈ కార్యక్రమా నికి పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు దంపతులు మరియు పాలక మడలి సభ్యులు ఏర్పాట్ల పర్యవేక్షించారు.

## జేఈఈ మెయిన్స్‌లో చిన్నగంజాం విద్యార్థి ప్రతిభ

చిన్నగంజాం, మేజర్ న్యూస్:ఈ సంవత్సరం జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ పరీక్షలో చిన్నగంజానికి చెందిన అక్కల అజిత్ రెడ్డి 99.71 శాతం మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడు. అజిత్ రెడ్డి స్థానిక సత్యం హైస్కూల్లో 2024 సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత అయ్యాడు.అజిత్ రెడ్డి ప్రస్తుతం విజయవాడలోని శ్రీ చైతన్య లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి



అక్కల నాగరాజు రెడ్డి చిన్నగంజాం మండలంలోని రాజు బంగారు పాలెం(వైసి) ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అజిత్ రెడ్డి జేఈఈ మెయిన్స్ లో అత్యధిక మార్కులు సాధించడంపట్ల సత్యం హైస్కూల్ కరస్పాండెంట్ నున్న హరినాథ్ బాబు, తల్లిదండ్రులు అక్కల నాగరాజురెడ్డి, ఉమామహేశ్వరి మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న టిడిపి

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని ఆరుంబాక గ్రామపంచాయతీ కామినేని వారి పాలెం గ్రామానికి చెందిన కోనేటి నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబానికి ఇంటి పెద్ద కోల్పోవడంతో కుటుంబం గడవడమే కష్టంగా ఉంది అని తెలుసుకున్న టిడిపి నాయకులు నాగళ్ళ సురేష్ బాబు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఇంటికి వెళ్లి ఆయన భార్య కోనేటి లక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యూనిట్ ఇంచార్జ్ ఈ ఊరి దుర్గాప్రసాద్, ఆరుంబాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాదే సాంబశివరావు, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## రణభేరికి వెళ్ళిన యుటిఎఫ్ నాయకులు

కారంచేడు, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు విజయవాడలో తలపెట్టిన రణభేరి 2.0 కార్యక్రమానికి కారంచేడు మండలం నుండి యుటిఎఫ్ కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు .రాష్ట్ర ప్రభుత్వం 20 నెలలుగా అమలపారుస్తానన్న హామీలను నెరవేర్చకపోవడం ప్రతి ఏడాది ఇవ్వవలసిన డీఏలను ఇవ్వకపోవడం రెండున్నర సంవత్సరాల క్రితం వేయవలసిన పిఆర్సిని ఇప్పటివరకు వేయకపోవడం తదితర డిమాండ్ల సాధనకై విజయవాడలో తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు భవన శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, మీరావలి, పావులూరి, రమేష్, బాల కోటేశ్వరరావు, తిమోతి, హనుమయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానానికి మైక్ సెట్ బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం కు చెందిన మానికొండ నాగరాజు దంపతులు మైక్ సెట్ బహుకరించారు. 65 వేల రూపాయల విలువ గల ఈ వస్తువులను మంగళవారం పాలక మండల అధ్యక్షుడు చుండూరు మురళీ సుధాకర్ రావు సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఏల్చూరి వెంకట నారాయణమ్మ గోపికృష్ణ, మద్ద సునీత ఆంజనేయులు, 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబుపాల్గొన్నారు.



## చీరాలలో రైలు ఢీకొని రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మృతి

చీరాల మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. ఫైర్ ఆఫీస్ గేటు వద్ద స్కూటీని రైల్వే ఇన్‌స్పెక్షన్ రైలు ఇంజన్ ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మూసి ఉన్న రైల్వే గేటును స్కూటీతో దాటే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వేగంగా వస్తున్న రైల్వేఇన్‌స్పెక్షన్ ఇంజన్ స్కూటీని ఢీకొనడంతో వాహనం దూరం ఎగిరిపడింది. స్కూటీపై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న జీఆర్పీ పోలీసులు మృతుడిని గుర్తింపు కార్డు ఆధారంగా రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఆనందరావు (64)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మెకానిక్ షాపులో చోరీ
### కారును దొంగిలించుకుపోయిన దొంగలు




చీరాల మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న లక్ష్మీ వినాయక కార్ మెకానిక్ షాప్‌లో గుర్తుతెలియని దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. ఈ సందర్భంగా షాప్ యజమాని నీలం బాజీ మాట్లాడుతూ ఉదయం షాప్‌కు వచ్చి చూడగా ముఖ ద్వారం తాళాలు పగలగొట్టి తలుపులు ధ్వంసం చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. పరిశీలించగా రిపేర్ కోసం వచ్చిన ఇండిగా కారు, 23,000 నగదు, సుమారు 25,000 విలువైన సామాన్లు దొంగతనానికి గురైనట్లు తెలిపారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి, సీసీకెమెరా దృశ్యాల ఆధారంగా పోలీసులుదర్యాప్తు చేపట్టారు.

## పొగాకు ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతి



ఒంగోలు క్రైం,మేజర్ న్యూస్: ఒంగోలు మండలంలోని త్రోవగుంట వద్ద పచ్చాకు కూలీలు ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో మహిళ మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం ఉదయం జరిగినది. మద్దిరాలపాడుకు చెందిన మహిళా కూలీలు పొగాకు పంట క్యూరింగ్ కోసం పచ్చాకు లోడ్ చేసుకొని వస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ పైన కూర్చొని ఉన్న మహిళా కూలీలు ఒక్క సారిగా కీదా పడిపోవడంతో మద్దిరాలపాడు గ్రామానికి చెందిన చాట్లగడ్డ ఎమీలియా(40) అనే మహిళ మృతి చెందగా, మిగతా వారు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని ఒంగోలు జీజీహెచ్ కు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు. కూలీలు మద్దిరాలపాడు చేకూరుపాడు గ్రామాలకు చెందిన వారు. ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ విద్యుత్‌పై విజిలెన్స్ తనిఖీలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం పుల్లలచెరువు మండలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. 45 బృందాలుగా ఏర్పడిన అధికారులు 910విద్యుత్ సర్వీసులను పరిశీలించి,అనేక కేసులు నమోదు చేశారు. మొత్తం 5,22,500 రూపాయల అపరాధ రుసుము విధించారని మార్కాపురం డివిజన్ పర్యవేక్షణ ఇంజనీర్ పి.వి.నాగేశ్వరరావు తెలిపారు. 19 మంది అధికారులు, 126మంది సిబ్బంది, 45 బృందాలుగా విభజించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మీటర్ ఉండి విద్యుత్ చౌర్రీకి పాల్పడిన 17 మందికి 1,85,000 రూపాయలు, అనుమతి కన్నా అధిక కేటగిరీలో విద్యుత్ వాడుకున్న 27మందికి రూ.1,67,500ల అపరాధ రుసుములు విధించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఇ టి.హైమావతి, ఎ.డీ.లు, ఏ.ఇ.లు, జె.ఇ.లు, ఓ.ఎం, జె.ఎల్.ఎం.లు, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలంలోని బబ్బేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి హైదరాబాదులోని లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన జరిగింది. బబ్బేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన గోళ్ళమూడి సాయిబాబు (55) హైదరాబాదులో లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మంగళవారం ఉదయం ట్రైన్ ఎక్కే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు కాలుజారి ప్లాట్ ఫారం పై పడిపోయాడు. ప్రమాదంలో సాయిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుని కుటుంబానికి సమాచారం అందించారు. మృతునికి సాయిబాబుకు భార్య సులోచన, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్ర మం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ చెడు స్నేహి తుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లతో గంజాయి, గుట్కా,సిగరెట్ వంటి డ్రగ్స్ వైపు వెళ్లరాదన్నారు .మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్య, భవిష్యత్ నాశనం అవుతుందని తెలిపారు.పాఠశాల, పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఏ అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వెంకట ఫణి, డాక్టర్ ప్రియర్ష నంద, గుడ్ హెల్ప్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సంధర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు అల్బెన్డోజోల్ మాత్రలు వేశారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్‌లు హాజరై విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం, పిల్లలకు మంచి ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణకు అల్బెన్డోజోల్ మాత్రలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆహారం తినే ముందు, టాయిలెట్‌కు వెళ్లిన తర్వాత చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి, డాక్టర్లు ఫణి కుమార్, ప్రియర్ష నంద, తెలుగుయువత అధ్యక్షులు అచ్చాల రవి, క్లస్టర్ ఇంచార్జీ బుల్లా బాలబాబు, షేక్ షరీఫ్,పెన్నా వెంకటేశ్వర్లు, చింతలపూడి తిరుపాలు, నీలిశెట్టి అంజి నాయుడు, షేక్ నిజాముద్దీన్, నాగ పాతూరు, ముత్యాల నరేష్, తెలుగు మహిళా నాయకురాలు తులసి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననాయక్ కర్పూరి ఠాగూర్ వర్ధంతి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం బిసి ఐక్య వేదిక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రజా సంఘాల వారి ఆధ్వర్యంలో భారతరత్న, బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరి ఠాగూర్ వర్ధంతి బీసీ ఐక్య వేదిక కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజా సంఘాల నాయకులు దేవరాజు గట్టు శివకాశయ్య, చదలవాడ బాల గురవయ్య, పల్లా మాలకొండలరావు, జిపి రామారావు, చింతలపూడి తిరుపాలు, చెరుకూరి చిన్నకాశయ్య, రావినూతల కొండయ్య, శాంతరాజు, పచ్చవ చంద్రశేఖర్, చింతలపూడి చిన్న వెంకట సుబ్బయ్య, భీమవరపు చెన్నయ్య, ముసలి మడుగు గురవయ్య, ఈదర వెంకటేశ్వర్లు, చింతలపూడి వాసుదేవ రావు, కోమడగుంట్ల బాబురావు, డ్రైవర్ వెంకీ, మురళి, తిరుపతయ్యతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు
### పోలీసుల అదుపులో ఆరుగురు
### రూ.65 వేల నగదు, 5 బైకులు స్వాధీనం

ఒంగోలు క్రైం, మేజర్‌న్యూస్: జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ప్రకాశం జిల్లా పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు, దాడులు కొనసాగు తున్నాయి. ఈక్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సైలు సుదర్శన్, చెంచయ్య, ఏఎస్ఐ మహబూబ్‌బాషా, సిబ్బంది కలిసి మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడ్డవరం గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్కడ పేకాటలో నిమగ్నమైన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.65,000 నగదు, ఐదు మోటార్ సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలో జూద క్రీడలు, మద్యం అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు గమనించిన ట్లయితే వెంటనే డయల్ 112కు లేదా పోలీసుల వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు.

**పోయినవి**

గౌతమ్ వెంకట రామాంజనేయులు తండ్రి గోతం వెంకట రంగయ్య (లేట్) హైదరాబాద్ వాసిని. పని నిమిత్తం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని దోర్నాల గ్రామానికి వచ్చాను. 2026 ఫిబ్రవరి 13వ తేదీన బైక్ పై వెళుతుండగా బండి కవర్లో ఉన్న నా డిగ్రీ సర్టిఫికేట్ల కవర్ దోర్నాల బస్టాండ్ సమీపంలో ఎక్కడో జారిపోయాయి. ఎవరికైనా నా సర్టిఫికేట్లు దొరికిన ఎడల సెల్ నంబర్లు: 9701213222, 8330907654ను సంప్రదించి తెలియజేయగలరు.

**డాక్యుమెంటు పోయినది**

ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ వాస్తవ్యుడైన మన్నం రమణారెడ్డి తండ్రి పెద్ద వెంకట సుబ్బారెడ్డి అను నాక్లయింట్ ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ స్వార్జితమైన పేర్నమెట్ట గ్రామ సర్వే నెం. 212/1లోని య. 1-32 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ విక్రయ పత్రము డాక్యుమెంటు నెం. 97/1988 సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు ద్వారా చెందబడిన డాక్యుమెంటును తేది. 30-01-2026న సంతనూతలపాడు తహాశీల్దారు ఆఫీసుకు సర్వే నిమిత్తం తీసుకొని వెళ్ళి, తిరిగి సంతనూతలపాడు బస్టాండుకు వచ్చు దారిలో సదరు ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది. దాని కొరకు చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ దొరకలేదు. కావున సదరు డాక్యుమెంటు ఎవరికైనను దొరికిన యెడల క్రింది తెలిపిన అడ్రస్సుకు అందజేయగలరు.

<u>షెడ్యూలు :</u> ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం. 212/1 విస్తీర్ణం య. 1-32 సెంట్లు ఒరిజినల్ డాక్యుమెంటులోని పొలంనకు హద్దులు.

తూర్పు : అనంతకోదండరామస్వామి వారి భూమి, దక్షిణం : కత్తినేని వెంకట సుబ్బారెడ్డి భూమి, పడమర : మచ్చా నారపురెడ్డి భూమి, ఉత్తరం : యద్ల వెంకట సుబ్బారెడ్డి భూమి

**పరుచూరి బాబ్జి,**
**పెద్దిరెడ్డి వెంకటేష్**
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : 9440236279, 8500016242

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## సింగరకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సినీ నటుడు రఘుబాబు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానమునకు స్వామి దర్శనార్ధం రావినూతల గ్రామానికి చెందిన సినీ నటుడు రఘు బాబు సింగరకొండ ఆలయాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ ప్రదక్షిణ చేసి ధ్వజస్తంభం వద్ద మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గర్భాలయంలోని స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదం అందించి స్వామి వరి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు సభ్యులు ఉన్నారు.




## పేదల పెన్నిధి సీఎం సహాయనిధి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శిలోని టిడిపి కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,52,616రూపాయల ఎల్.ఓ.సి చెక్కులు ను దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణి చేశారు. వేముల గ్రామానికి చెందిన బేత పద్మ, దర్శికి చెందిన మామిడికాయల వెంకటేశ్వర్లు, పాలెపోగు మార్క్, పారెళ్ల రాఘువ్వులు చెక్కులను డాక్టర్ లక్ష్మీ అందజేశారు.

## పాఠశాలల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలి: కలెక్టర్



**సూర్యప్రతినిధి, బాపట్ల**

స్వర్ణ వార్డుల పరిధిలోని పాఠశాలల తనిఖీలను ప్రతి సోమవారం, గురువారం వార్డు వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సెక్రటరీలు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. తనిఖీల సమయంలో బోధనభ్యాసన వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, విద్యార్ధుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పారిశుద్ధ్య పరిస్థితులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. నిర్వహించిన తనిఖీలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను సమగ్ర పర్యవేక్షణ నిర్వహణ వ్యవస్థ (IMMS) యాప్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఇప్పటివరకు వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు నిర్వహిస్తున్న బాధ్యతలను ఇకపై వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సెక్రటరీలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి, నివేదికలను నిర్ణీత గడువులో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, జీఎస్‌డబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో మండలాల ఎంఈవోలు హాజరయ్యారు.

# రాష్ట్ర స్థాయిలో వెటరన్స్ డే వేడుకలు అభినందనీయం

- రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర







బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడ లోని హోటల్ మినర్వా గ్రాండ్ లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వెటరన్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించటం అభినందనీయమే కాకుండా సంతోషదాయకం అని రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ మాజీ సైనికుల సైనికుల సంక్షేమం కోసం హెడ్ క్వార్టర్ సబ్ ఏరియా మాత్రం మన రాష్ట్రంలో ఏర్పాటు చేయకపోవటం చాలా భాదాకరం అని హోం మినిస్టర్ వంగాలపూడి అనిత కు తెలియ జేసి, హెడ్ క్వార్టర్ తెలంగాణా ఆంధ్రా సబ్ ఏరియానును విడదీసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా హెడ్ క్వార్టర్ ఆంధ్ర సబ్ ఏరియా ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని హోం మంత్రిని కోరారు. సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో సిబ్బంది కొరత అత్యధికంగా ఉం డటం బాధాకరం అని తెలియ జేసి,కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులు వీర మాతలు, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, మరియు వీర మహిళలు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జిల్లా అసోసి యేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైని కులు డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు, బసివి రెడ్డి, పాల్గొన్నారు.

## పార్లమెంటరీ హోం వ్యవహారాల సమావేశంలో ఎంపి




బాపట్ల, మేజర్‌న్యూస్: లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి న్యూఢిల్లీలో జరిగిన కీలకమైన పార్లమెంటరీ హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. రాజ్యసభ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో పార్లమెంట్ హౌస్ అన్వెక్సీలో ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రధానంగా 2026-27 సంవత్సరానికి సంబంధించి హోం మంత్రిత్వ శాఖ ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. బడ్జెట్ కేటాయింపులు హోం సెక్రటరీ సమర్పించిన నివేదికపై ఎంపీ చర్చిస్తూ, దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన నిధుల కేటాయింపులపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పోలీసు బలగాల ఆధునికీకరణ సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (జుగ్రాఖీం) సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్ల (జూూం) బలోపేతం, మౌలిక సదుపాయాల కల్పన, ఆధునిక సాంకేతికత వినియోగంపై కమిటీలో చర్చించారు. దేశ భద్రతను పటిష్టం చేయడంలో హోం శాఖ పనితీరును మెరుగుపరచడంలో ఈ స్టాండింగ్ కమిటీ సమావేశాలు ఎంతో కీలకమని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి గత ప్రభుత్వంలో ఒక కోటి పది లక్షల రూపాయలు ఇటుక కట్టుబడి కోసం మంజూరయ్యాయి. అయితే, ఆలయ విశిష్టతను, ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని కాపాడేందుకు ఇటుకతో కాకుండా పూర్తి స్థాయి రాతి కట్టుబడితో ఆలయాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. ఆలయ కమిటీ పెద్దల సూచనల మేరకు, రాతి నిర్మాణానికి అవసరమయ్యే అదనపు నిధులు రూ. 2 కోట్లను మంజూరు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారిని కోరుతూ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరుతు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని తూర్పు సత్రం వెనకవైపు దశాబ్ద కాలంగా నివాసం ఉంటున్న 10 మంది పేద కుటుంబాల కళాలను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర కోరారు.



## పదో తరగతి ఫలితాల్లో బాపట్ల జిల్లా టాప్‌లో నిలవాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

అన్నింటిలో నెంబర్ వన్ గా విద్యార్థులు నిలవాలంటే క్రమశిక్షణ చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా వేటపాలెం మండలం దేశాయిపేట ఎం జె పి ఏ పి బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కు పుష్పాలతో విద్యార్థులు ఘనంగా ఆహ్వానం పలికారు. సంవత్సరాంత పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్ఫూర్తి నింపుతూ ప్రసంగం చేశారు. చేతులను శుభ్రంగా కడుగుకోవడంపై విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది. భవిష్యత్తులో నెంబర్ వన్ స్థానంలో నాయకుడిగా నిలవడానికి క్రమశిక్షణతోపాటు పట్టుదల ఉండాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. మీ లక్ష్యం గొప్పగా ఉండాలి, అప్పుడే మీరుద్దేశించిన గమ్యానికి చేరుకోగలరన్నారు. పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఏపీలోనే బాపట్ల జిల్లాలోని విద్యార్థులంతా టాప్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. నిరంతరం క్రమశిక్షణతో మెలగడం ద్వారానే క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్ అంతర్జాతీయ క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించారన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నులిపురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్ డి ఓ టి.చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ నాగలక్ష్మి, రాజ్ కిరణ్, మలేరియా నివారణ జిల్లా అధికారి సోమ్లా నాయక్, డాక్టర్ జయకుమార్, పాఠశాల ప్రిన్సిపల్ నహీదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## జెఈఈ మెయిన్స్‌లో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ హవా

కందుకూరు, మేజర్‌న్యూస్ : సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ సెషన్ 1 ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్ఫర్డ్ & మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాలోనే అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించి గర్వకారణంగా నిలిచారని బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. మంగళవారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించిన మా విద్యార్థులు...బొల్లినేని కార్తీక్ నాయుడు జిల్లాలోనే అత్యుత్తమంగా..టౌన్ లో మొదటి స్థానంలో (99.76) పర్సంటైల్ సాధించాడని తెలిపారు.అదే విధంగా.. మానికొండ హర్షిత్ చౌదరి (98.96),యశస్వి కుమార్ (96.54), లోకేష్ (94.52),ఆర్యేంద్ర (93.38),శశికళ (92.88),నాగ సాయి (92.22),భవ్యశ్రీ(91.94), లిఖిత సాయి శ్రీ (91.69),రాజేశ్వరి(90.11), తరుణ్ (89.88),వాసవి (89.83)పర్సంటైల్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా జేఈఈ అడ్వాన్స్ కి 30 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని, విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపక సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కంరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షాహుల్ హమీద్, ఇర్ఫాన్,వెంకటరావు, ఇంచార్జి వెంకారెడ్డి,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు తీవ్ర అన్యాయం చేసిందని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.కె.యస్.ప్రసాద్, ఆర్.దేశా నాయక్ ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు టి.కె.యస్ ప్రసాద్ మాట్లాడు తూ ఇప్పటికి మూడు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినా పీఆర్సీసి , ఐఆర్ ఊసే లేదన్నారు. గడువు ముగిసి మూడేళ్లయినా 12 వ పిఆర్సి ఛైర్మన్ నియామకం, నాలుగు డిఎలు, ఇతర బకాయిలు చెల్లించకపోవడం ఉపాధ్యా యులను ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ఇది చాలా అన్యాయమైన బడ్జెట్ అని అన్నారు. ఇది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మింగుడు పడడం లేదని, సీపీఎస్ రద్దుకు ఎటువంటి హామీ లభించలేదన్నారు .ఇంక డిఎలు, ఆర్థిక శెలవుల నగదు బకాయిలకు మోక్షమెప్పుడని ప్రశ్నించారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

## సిడిపిఓల ప్రత్యేక సమీక్షలో కలెక్టర్ దిశానిర్ధేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడిలలోని చిన్నారుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించాలని సి.డి.పి.ఓలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. అంగ న్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వయసుకు తగి నట్లుగా పిల్లల బరువు, ఎదుగుదల ఉండాలన్నారు. పోషకాహార లోపం, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఇలాంటి పిల్లలు ఉన్న అంగ న్వాడి కేంద్రాలతో పాటు సూపర్వైజర్లు లేని ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రా లపైనా సిడిపిఓలు మరింత దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు మంచి ఆహారాన్ని ఎన్.ఆర్.సీలో కాకుండా స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, లేదా చిన్నారుల ఇంటి వద్దే అందించేందుకు ప్రభుత్వపరంగా ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన చెప్పారు. సి.డి.పి.వోలు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అంగనవాడి సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఐ.సి.డి.ఎస్ పిడి మాధురి పాల్గొన్నారు.



# వసతిగృహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు

### పోతవరంలో బీసీ బాలుర వసతిగృహంలో తనిఖీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యా ర్థులకి కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో విద్యార్థులకి కచ్చి తంగా అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. చినఓబులే సు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నాగులుప్పలపాడు మండలం, పోతవరం గ్రామంలో బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ ఇనిస్ట్యూషన్ – వన్ ఆఫీసర్ కార్యక్రమంలో భాగంగా పోతవరం గ్రామంలోని బీసీ వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగిందని చెప్పారు. వసతి గృహంలోని బాత్రూమ్స్, స్నానపు గదులు, వంట గది, విద్యార్థులు పడుకునే గదులను ఆయన పరిశీలించారు. నాగులుప్పల పాడు మండలం చదలవాడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పిల్లలకి అందించే ఆహారం, కోడి గుడ్లను ఆయన పరిశీలించారు. పిల్లలకి, గర్భిణీలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సమస్యలను పరిష్కరించాలి





## ఏపి రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ బృందం పెద్దలకు వినతి

ఒంగోలు,మేజర్‌న్యూస్:రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సమస్యలు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ ప్రభుత్వ పెద్దలకు విన్నవించింది. రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను, ఛైర్మన్ శివారెడ్డిని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్, జాయింట్స్ సెక్రటరీ పచ్చిపులుసు రవి, జనరల్ సెక్రెటరీ గిరి శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే. హేమంత్‌లు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా రిజిస్ట్రేషన్ టైంలో రేరా సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ఫీజు 10,000, 5000 తగ్గించాలని కోరారు.

# పంగులూరులో కాలబైరవస్వామికి ప్రత్యేక పూజలు





పంగులూరు, మేజర్‌న్యూస్:మండల కేంద్రం పంగు లూరు గ్రామంలో స్వయంభుగా వెలిసియున్న శ్రీ పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు చందలూరు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో భీమలింగేశ్వర స్వామి వారికి, పార్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం అమావాస్య ప్రదోషకాలంలో శ్రీ కాలభైరవ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవ స్వామికి పంచామృతాలతో, విశేష ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులంతా స్వయంగా పంచామృతాలతో కాలభైరవ స్వామికి అభిషేకం నిర్వహిం చారు. స్వామివారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులు కూష్మాండ దీపములు వెలి గించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వందలాది మది భక్తులు స్వామి వారిని అమ్మవారిని దర్శించి భక్తితో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చందలూరు సునీల్ శర్మ, అచ్యుత్, భరత్, గ్రామ పురోహితులు పురాణం రామకృష్ణ శాస్త్రి, ఈవో శ్రీనివాసరావు, జడ్పిటిసి రాయని ప్రమీల, జాగర్లమూడి సుబ్బారావు(జెకెసి), కరి శ్రీని వాసరావు, బాచిన చౌదరిబాబు, ఉదయభాస్కర్, రాఘవరెడ్డి, పలువురు గ్రామస్తులు, వందలాదిమంది మహిళలు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్‌లపై సమీక్ష సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీమకుర్తి మునిసిపాలిటీ బీపీస్, ఎల్.ఆర్.ఎస్ స్కీములపై రీజనల్ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ టౌన్, కంట్రీ ప్లానింగ్‌పై సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వము వారు, బీపీస్, ఎల్.ఆర్.ఎస్, స్కీముల ద్వారా అనధికార భవన ములు లే అవుట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారని, అందు లో భాగంగా చీమకుర్తి పురపాలక సంఘ పరిధిలో 56లే అవుట్లను గుర్తించి, వాటిలో 50ఐపిఎల్‌ఫి ప్యాటర్న్‌లను తయారు చేశారు.ప్యాటర్న్‌లలో పట్టణ పరిధిలో ఎల్.ఆర్. ఎస్., కొరకు 110దరఖాస్తులు వచ్చాయి. అందులో ఇప్పటికే 35 దరఖాస్తులను క్రమబద్ధీకరించి అనుమతులు జారీ చేశారు. బిపిఎస్ స్కీములో భాగంగా 111వచ్చిన దర ఖాస్తులలో 35భవనాలను క్రమబద్ధీక రించి అనుమతులు జారీ చేశారు.మిగిలినవి వివిధ దశలలో ఉన్న వాటిగురించి గుంటూరు రీజనల్ టౌన్ ప్లానింగ్ బృందం పి.మధు కుమార్, ఆర్డీడీటీపీ ఆధ్వర్యంలో పవన్ కుమార్, టీపిఏ, పెంచలయ్య, ఏడిఎం క్షేత్రస్థాయిలో పరిశీలించి, దరఖా స్తులు త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనరు రామకృష్ణయ్య, టీపీవో శారద, డబ్ల్యూ.పి.ఆర్.ఎస్.,ఎల్.టీ.పిలు పాల్గొన్నారు.పట్టణ పరిధిలోని భవన యజమానులు మార్చి 22, 2026 లోగా బిపియస్ కొరకు, ప్లాట్ల యజమానులు ఏప్రిల్ 22, 2026 లోగా ఎల్‌ఆర్‌ఎస్ కొరకు దరఖాస్తు చేసి, రెగ్యులరైజ్ చేసుకొనవలసినదిగా మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## జగనన్న ఇళ్ల పట్టాల కేటాయింపుల్లో

# అవకతవకలపై విచారణ చేపట్టాలి

## డిఆర్వో ఓబులేసుకు బిజేపి జిల్లా బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగనన్న ఇళ్ల పట్టాల పథకం అమలు సమయంలో జరిగిన అవకతవకలపై జిల్లాస్థాయిలో సమగ్ర విచారణ నిర్వ హించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు డిఆర్వోను కోరారు. బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాస్‌రావు తో కలిసి మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా పరిధిలో గత ప్రభుత్వం అమలు చేసిన 'జగనన్న ఇళ్ల పట్టాలు' పథకం కింద పేదలకు కేటాయించిన గృహ స్థలాల విషయంలో అనేక గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పథకం అమలుపై రెవెన్యూ, హౌసింగ్, సంబంధిత విభాగాల ద్వారా ప్రత్యేక బృందాన్ని నియమించి సమగ్ర సర్వే, విచారణ చేపట్టాలి కోరారు. డిఆర్వోను కలిసిన వారిలో మండల అధ్యక్షులు మహేష్, సునీల్‌యాదవ్, తిరుమల, శివ నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా అక్షరాస్యులుగా కావాలి: గొట్టిపాటి లక్ష్మీ





దర్శి మేజర్‌న్యూస్: ప్రతి మహిళ అక్షరాస్యలు కావాలని దర్శిని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఉల్లాస్ – అక్షరాంధ్ర పోస్టర్ ఆవిష్కరించి దర్శి తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్లెల పరిశుభ్రత మనందరి బాధ్యత అంటూ నిర్వహించిన కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం దర్శి మండల పరిధిలో 25 గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులకు 10 లక్షలు రూపాల విలువగల 28 ట్రై రిక్షా బండ్లను, చెత్త బుట్టలను డాక్టర్ లక్ష్మీ జండా ఊపు ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల ఎంపీడీవో పి.కల్పన, డిప్యూటీ ఎంపీడీవో ఆవుల సుధాకర్, పంచాయతీ సెక్రెటరీలు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, అంకయ్య, శ్రీను, రామాంజి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

## 18, 19, 20 తేదీల్లో తపాలా జీవిత, గ్రామీణ తపాలాల భీమా మెగా మేళా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం తపాలా డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీసులలో ఈ నెల 18, 19, 20 తేదీలలో తపాలా జీవిత భీమా, గ్రామీణ తపాలా భీమా, బీమా సంకల్ప్ 3.0 మెగా మేళాను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసెస్ వీ.జాఫర్ సాధిక్ తెలిపారు. ఈ మెగా మేళాలో 3000మందికి కొత్తగా తపాలా జీవిత భీమా కవరేజీను అందించాలని, 3కోటి రూపాయల ప్రీమియం సమీకరణే ధ్యేయంగా ముందుకు వెళున్నామని తెలిపారు. ఈ మెగా మేళాను పురస్కరించుకొని ప్రతి పోస్ట్ ఆఫీసు నందు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. పోస్ట్ ఆఫీసులలో జీవిత భీమా ఇతర భీమా సంస్థలతో పోలిస్తే తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్ లభిస్తుందని తెలిపారు. గ్రామీణ తపాలా జీవిత భీమానుగ్రామీణ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఒకప్పుడు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితమైన తపాలా జీవిత భీమా నేడు పట్టభద్రులందరికి (డిప్లొమా, డిగ్రీ, ఐ.టి.ఐ) అందుబాటులో వచ్చిందన్న విషయాన్ని ప్రజలందరూ గమనించి మీ సమీపంలో ఉన్న అన్ని పోస్ట్ ఆఫీసులలో ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## దగాపడ్డ రాష్ట్రానికి దశాదిశ బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి** జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు ప్రభుత్వ దిశా నిర్దేశక ఆలోచనను ప్రశంసించారు. బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బడ్జెట్ కేవలం ఆదాయం-వ్యయాల లెక్కల సమాహారం మాత్రమే కాదని, ప్రభుత్వ ఆలోచన దిశానిర్దేశ పత్రం అని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత,అభివృద్ధి లక్ష్యాలు, పారదర్శకతను ఈ బడ్జెట్ స్పష్టంగా ప్రతిబింబిస్తోందని అభిప్రాయపడ్డారు.

**సీఎం పరిశ్రమలను ఆదుకోవాలి**

పూర్వోదయ స్కీములో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉందని, ప్రస్తుతం పర్చూరు, చీరాల నియోజకవర్గాలు బాపట్ల జిల్లాలో ఉన్నాయని హార్టీకల్చర్‌కు అవకాశాలు ఉన్నాయన్నారు. ఇక్కడ ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉందని పెద్ద మనసుతో సీఎం రెండు నియోజకవర్గాలకు అవకాశం కల్పించాలని కోరారు. వేలాది ఎంఎస్‌ఎంఈ, గ్రానైట్, స్పిన్నింగ్, చిన్న తరహా పరిశ్రమలను ఆదుకోవాలని కోరారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా యువనేత మహా యజ్ఞంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అమరావతిలో 50వేల కోట్ల పనులు జరుగుతున్నాయని, పదివేల కోట్లపైగా మాన్ పవర్ అవసరం ఉందని స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బడ్జెట్లో కేటాయింపులు పెంచేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ



లింగసముద్రం(మేజర్ న్యూస్): ప్రముఖ వ్యాపారవేత్త, జంగారెడ్డిపాలెం గ్రామవాసి,కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కొట్టే వెంకటనారాయణ పాఠశాల విద్యార్థులకు సుమారు 40వేలు విలువ చేసి స్పోర్ట్స్ మెటీరియల్ వస్తువులను అందజేశారు.మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావుకి అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాధవ రావు మాట్లాడుతూ గొప్ప దాతృత్వం కలిగిన వ్యక్తి కొట్టే వెంకటనారాయణ అని, చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలని మంచి ఉద్దేశంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆత్మీయ ప్యాకేజి పంపిణీ

పొదిలి, మేజర్‌న్యూస్: కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే పరమావధిగా మానవత స్వచ్ఛంద సంస్థ మరోసారి తన ఉదారతను చాటుకుంది. పొదిలి, పరిసర ప్రాంతాలలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన నలుగురు నిరుపేద వ్యక్తుల కుటుంబాలకు సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ ప్యాకేజిని అందజేశారు. ప్రముఖ దాతలు ఆవుల కృష్ణారెడ్డి వారి సోదరుడు ఆవుల సంజీవ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్యాకేజీని అందుకున్న వారిలో టైలర్స్ కాలనీకి చెందిన పేరం సీతమ్మ, చిమటకు చెందిన బొజ్జా సుబ్బులు, బుచ్చన్నపాలెంకు చెందిన పొదిలి వెంకట సుబ్బయ్య, కంభాలపాడుకు చెందిన కోవెలకుంట్ల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఆయా కుటుంబాలను స్వయంగా కలిసి, నిత్యావసర వస్తువులతో కూడిన ప్యాకేజీని అందజేసి వారిని పరామర్శించారు. కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి అశోక్ బండి, డైరెక్టర్ యక్కలి శేషగిరి, వరికుంట్ల వినోద్ రాజ్, ఎద్దు నగేష్ తదితరులు పాల్గొన్నారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న దాతలను, మానవత సంస్థ సభ్యులను స్థానికులు అభినందించారు.

# పొంచి ఉన్న ప్రమాదం..తప్పని ప్రయాణం

**చీరాల ఫైర్ ఆఫీస్ రైల్వేగేట్ వద్ద నిత్యం ప్రమాదాల ముప్పు**

**ట్రాక్ దాటుతూ ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు**

**ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యంపై స్థానికుల ఆగ్రహావేశాలు**

**శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్**





సూర్యప్రతినిధి, బాపట్ల: చీరాల ఫైర్ ఆఫీస్ సమీపంలోని రైల్వేగేట్ వద్ద నిత్యం ప్రమాదాల ముప్పు పొంచి ఉన్నాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రవాణా మార్గం కావడంతో ఈ రైల్వే గేట్ మీదుగా పెద్ద సంఖ్యలో రైళ్లు రాకపోకల నేపథ్యంలో గేటు తరచూ మూసివేయడం జరుగుతోంది. దీంతో గేటుకు అవతల నివసిస్తున్న తొమ్మిది వార్డుల ప్రజలు రోజువారీ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగాలు, విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం నిత్యం వందలాది మంది ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఈ గేటు మీదుగా వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**తొమ్మిది వార్డుల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

గేట్ ఎక్కువసేపు మూసి ఉండాల్సి రావడంతో ప్రజలు, వాహనాలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. అంబులెన్స్‌లు ఆలస్యంగా చేరడం, విద్యార్థులు పాఠశాలలకు ఆలస్యంగా వెళ్లడం, ఉద్యోగులు విధులకు సమయానికి చేరుకోలేకపోవడం వంటి సమస్యలు అనునిత్యం తలెత్తుతున్నాయి. ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం వల్ల ప్రజలు ఇదే రహదారిపై ఆధారపడాల్సి వస్తోంది. పట్టణంలోకి రావాలంటే ప్రధాన మార్గం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఇక్కడ నిత్యంకృత్యం. గేటుకు అవతల నివసించే ప్రజల్లో చాలామంది రోజువారీ కూలీ పనులకు వెళ్లి జీవనం సాగించేవారు కావడంతో గేటు మూసివేత వారి ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**ప్రాణాలకు తెగించి దాటే ప్రయత్నం**

గేటు మూసివేసిన సమయంలో కొంతమంది ప్రజలు ఆత్రుతతో రైల్వే ట్రాక్ దాటేందుకు ప్రయత్నించడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ట్రాక్ దాటకూడదని రైల్వే పోలీసులు పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంతో ప్రమాదాల ముప్పు కొనితెచ్చుకుంటున్నారని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత కోసం శాశ్వత పరిష్కారం అవసరమని పేర్కొన్నారు.

**శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు**

ఈ ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సహకారంతో ప్రతిపాదనలు మంజూరైనప్పటికీ, ఆ ప్రాజెక్టు అనుకోని విధంగా వేమూరు ప్రాంతానికి మళ్లింపు జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యతో పాటు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌లు చొరవ తీసుకుని చీరాల ఫైర్ ఆఫీస్ రైల్వే గేట్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రజల మాటల్లో...**

'గేట్ తరచూ మూసివేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వంతెన నిర్మాణం సమస్యకు పరిష్కారం లభిస్తుంది. - స్థానికులు

'పిల్లలు స్కూల్‌కు వెళ్లే సమయంలో ట్రాక్ దాటాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది చాలా ప్రమాదకరమైనప్పటికీ ఒక్కోసారి ప్రయత్నించాల్సి వస్తోంది. - తల్లిదండ్రులు

'ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగినా అధికారులు స్పందించడం లేదు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - యువకులు

'తొమ్మిది వార్డుల ప్రజలు నిత్యం ఇదే సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వత పరిష్కారం కోసం ఓవర్ బ్రిడ్జి తప్పనిసరిగా నిర్మించాలి." - ప్రజాప్రతినిధులు

# మార్పు రావాలి.. మనం మారాలి?!



**మొదటి పేజీ తరువాయి** పంట పొలాలలో దిగుబడి తగ్గిపోతుంది. వాడే సిన క్యారీ బ్యాగ్ లు ఎక్కపడితే అక్కడ పడేస్తుండటంతో డ్రెయిన్లు నిండిపోతున్నాయి. దీంతో నీటిపారుదల ఆగి ప్రజలు అల్లాడుతున్నారు.

**దోమలు, దుర్వాసనతో ప్రజలు అల్లాడుతున్నారు.**

చెప్పే వాడు లేడు. వినే వారు కనిపించరు.. యాభై మైక్రాన్ల మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను విక్రయించకూడదు. వినియోగించకూడదు. కాని దీనిని పాటించేవారు. ఆచరించే వారు ఎవరూ లేరు. సమాజంలో మానవుడికి ప్లాస్టిక్‌తో బంధం నానాటికీ పెరిగిపోతోంది. పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి ముప్పు అని తెలిసి కూడా ప్లాస్టిక్ లేకుండా మనుగడ సాగించలేకపోతున్నాడు. ప్లాస్టిక్ దుష్పరిణామాల పై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నించడంలేదు. ఇంకా చూస్తే ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు, ఏదైనా బహుమతులను కవర్లలో ఇస్తున్నారు. ఆధ్యాత్మిక కేంద్రాల్లోనూ ప్లాస్టిక్ వస్తువులు వాడకం జరుగుతూనే ఉంది. గతంలో పలు పట్టణాల్లో హెచ్చరిక బోర్డులు, ప్రచారం, దాడులు జరిగాయి. అయితే ఇదంతా మూణ్ణాళ్ల ముచ్చటగానే మారింది. దుకాణాలలో ప్లాస్టిక్ క్యారీబ్యాగ్ లు అమ్మడం, కూరగాయలు, పండ్లు, తినుబండారాలు, మాంసం విక్రయదారులు, పూజా సామగ్రి విక్రయించే ప్రతి చిన్న వ్యాపారి ఆయా వస్తువులను ప్లాస్టిక్ బ్యారీబ్యాగ్ లో వేసి ఇస్తున్నాడు. అవి లేకుండా కూడా ప్రజలు కూడా తీసుకోవడానికి ముందుకు రావడంలేదు. పంక్షన్లలో వినియోగించే ప్లాస్టిక్ గ్లాసులు, టేబుల్ పేపర్లు, విస్తరాకులు కూడా ప్లాస్టిక్‌తోనే ఉంటున్నాయి. దేవాలయాల్లో కూడా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారు. ముద్యం దుకాణాలలో కూడా ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం నిత్యం ఎక్కువగా వుంటుంది. ఒక్కో దుకాణం నుండి వేల సంఖ్యలో గ్లాసులు రోడ్డు మీదకు వస్తున్నాయి. రోడ్డు, ఖాళీ స్థలాల్లో పడి ఉండే వ్యర్థాల్లో అత్యధికం ప్లాస్టికినే అంటే ఆశ్చర్యం కాదు. వీటిని తింటున్న పశువులు కూడా అనారోగ్యం పాలవుతున్నాయి. రోడ్ల వెంబడి పశువులు ప్లాస్టిక్ వ్యర్థాలను మింగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. మానవాళి తెలిసి చేస్తున్న తప్పు కారణంగా మూగజీవాలు మృతి చెందుతున్నాయి.

**తయారీనే నిలిపివేయాలి..**

నిషేధిత ప్లాస్టిక్ తయారీ పరిశ్రమలనే ఆపితే ఈ ఇబ్బందులు ఉండవని పలువురు అభిప్రాయ పడుతున్నారు. కానీ ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో విఫలవుతుంది. అధికారులు ఆయా పరిశ్రమల నిర్వాహకులు, దుకాణదారులు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి పర్యావరణానికి, జనజీవనానికి ముప్పుగా మారే ప్లాస్టిక్ గురించి పట్టించుకోవడంలేదు. ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో ప్రజల్లో చైతన్యం కనిపించడం లేదు. అధికారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమౌతున్నారు. ప్లాస్టిక్ వాడకంపై ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించటం గాని, ర్యాలీలు చేయటం గాని మచ్చుకైన కల్పించడం లేదు. దీంతో వ్యాపారులు, ప్రజలు విరివిరిగా ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడుతున్నారు.ఏరోజుకారోజు ప్లాస్టిక్ వాడకం పెరుగుతూనే వస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్తనుకాల్చడంతో వాయుకాలుష్యం ఏర్పడు తుంది. ఆగాలులను మనం పీల్చిరోగాల పాలవుతున్నాం.

**ఒంగోలులో అది అమలు కాలేదు**

ఒంగోలు నగరంలో ప్లాస్టిక్ కవర్లు (40 మైక్రాన్ల బరువు), విచ్చలవిడిగా విక్రయిన్నున్నా అధికారులు నోరుమెదపడంలేదు. వ్యాపారుల నుంచి మున్సిపల్ అధికారులకు నెలవారీగా మాముళ్లు పోతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలో ఎక్కడ చూసినా.. ప్లాస్టిక్ కవర్ల వినియోగం జోరుగా సాగుతోంది. అధికారులు ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై చర్యలు తీసుకోకపోవటంతో ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుగుతున్నాయి. కాలువల్లో పేరుకు పోయిన ప్లాస్టిక్ కారణంగా మురుగు పారుదల కావడంలేదు. ప్లాస్టిక్ గ్లాసులు, క్యారీబ్యాగ్లు అడ్డుపడటంతో మురుగునీరు రహదారుల పైకి వచ్చి దుర్గంధం వెదజల్లుతుంది.

**కవర్ల నిషేధమంటూ..**

ఇటీవల ఒంగోలులో వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలపై దాడులు చేసి జరిమానాలు విధించారు. ఆ తర్వాత దీని గురించి పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం యదావిధిగానే వ్యాపారం కొనసాగుతుంది. ప్లాస్టిక్ కవర్ల వినియోగం జోరుగా సాగుతోంది. టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లు కూరగాయల వ్యాపారులు, హోటళ్ళు, మాంస దుకాణాలు, చిల్లర కొట్లలో ప్లాస్టిక్ కవర్లను ఎక్కువగా వాడుతున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా రోడ్ల వెంబడి ప్లాస్టిక్ కవర్లో దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకం జరుగుతూనే ఉన్నది. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొనటం లేదు. పట్టణంలోని అన్ని ప్రాంతాలలో, ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నా మున్సిపల్ కారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమౌతున్నారు. దీంతో కాలువల వెంట ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. మరో వైపు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటించటం తదితర చర్యలు ఒంగోలులో కనిపించటం లేదు. ఒకటి రెండుసార్లు దుకాణాలపై దాడులు చేసి నామమాత్రంగా అపరాధ రుసుం వసూలు చేసి వదిలివేశారు. పట్టణంలో ప్రతిరోజూ సేకరించే 25 టన్నుల చెత్తలో సగానికి పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి.

# శ్రీకాళహస్తికి చీరాల భక్తురాలి కానుక

చీరాల, మేజర్‌న్యూస్: ఏదో చేయాలనే తపన..తనకంటూ ప్రత్యేక గుర్తుంపు ఉండాలనే ఆశ. మొదటి నుంచి భక్తి భావం.. పైగా ఆధ్యాత్మికసేవా గుణం ఇలా అనికున్న ప్రతి పని పూర్తిచేసి నేడు ఆ మహిళ అందరిలోనూ ప్రత్యేకంగా నిలిచింది.శ్రీ కాళహస్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవికి అరుదైన కానుకను సమర్పించేందుకు సిద్ధమైంది ఆ మహిళ. బాపట్ల జిల్లా చీరాలకు చెందిన చుండూరి సరస్వతి...పట్టుచీరపై తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి లలితా సహస్రనామాలను పెన్సిల్ తో రాసి..ఆ అక్షరాలకు రంగుల దారాలతో ఎంబ్రాడిఒంగ్ చేసి తన భక్తిని చాటుకుంది. తయారుచేసిన ప్రత్యేక చీరను శ్రీకాళహస్తికి తీసుకెళ్లింది.



**నాడు శ్రీశైలం... నేడు శ్రీకాళహస్తి..!**

చీరాలకు చెందిన చుండూరి సరస్వతి.. మొదటి నుంచి కుట్లు, అల్లికలు, ఎంబ్రాడింగ్ పై నైపుణ్యంతో ఉండేది. చీరాలలో శ్రీ భ్రమరాంబికా సేవాసమితి సభ్యురాలుగా కొనసాగుతూ.. సమితి తరపున శ్రీ శైలం, శ్రీకాళహస్తి, విజయవాడ వంటి దైవ క్షేత్రాల్లో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో నేరుగా పాల్గొనేవారు. ఇక సమితి చేసే కార్యక్రమాలు చూసి తానూ అమ్మవారికి ఏదైనా వినూత్నంగా సమర్పించాలని సరస్వతి భావించారు. తనకున్న నైపుణ్యంతో గత ఏడాది శ్రీశైలం భ్రమరాంబికాదేవికి 108 లలితా సహస్రనామాలు రాసిన పట్టు చీరను అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా పంచభూత క్షేత్రమైన శ్రీకాళహస్తి ఆలయంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవికి తమ కానుక అందించాలని తలచింది.

**నియమ నిష్ఠలతో.. అత్యంత పవిత్రంగా..!**

శ్రీకాళహస్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవికి సమర్పించేందుకు భక్తురాలు సరస్వతి నియమనిష్ఠలతో 100 రోజులు పాటు శ్రమించి..పెన్సిల్ తో చీరపై నామాలను లిఖించి.. రంగు దారాలతో అక్షరమాలతో కానుకను సిద్ధం చేశారు. కమిటీ సభ్యుల సహకారంతో అనుకున్న సమయానికి ఆమె పూర్తి చేశారు. ఇక సమితి సభ్యుల కోరిక మేరకు శ్రీకాళహస్తీశ్వర స్వామికి సమర్పించే పట్టు పంచపై కూడా శ్రీకాళహస్తి అష్టోత్తర శతనామావళి తీర్చిదిద్దారు. ఇలా సిద్ధం చేసిన కానుకను భ్రమరాంబికా సేవాస మితి తరుపున ఈనెల 18న అందించే సారెతో అందించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు.



**అదృష్టంగా భావిస్తున్నా: చుండూరు సరస్వతి**

శ్రీకాళహస్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవికి నా చేతులతో తయారుచేసిన చీర అందించే భాగ్యం నాకు కలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. గత ఏడాది శ్రీశైలం భ్రమరాంబికాదేవికి చీరని అందించాను. ఇప్పుడు శ్రీకాళహస్తి అమ్మవారికి చీర ఇవ్వడం అంతకంటే నాకు అదృష్టం ఏముంది.

**కమిటి తరఫున సేవలో అందజేస్తున్నాం: మహాలక్ష్మి**

శ్రీ భ్రమరాంబికా సేవా సమితి తరపున శ్రీశైలం శ్రీకాళహస్తి విజయవాడ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి ఏటా శివరాత్రికి శ్రీశైలలానికి లక్ష ఇస్తరాకుల సేవ కూడా నిర్వహిస్తున్నాం. సభ్యురాలు సరస్వతి ఎంతో ఓర్పుతో నేర్పుతో అమ్మవార్లకు చీరలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.



## సరైన దశలో పంట కోత చేస్తే ఉత్పత్తుల పెరుగుతాయి

నగరం, మేజర్‌న్యూస్: పంట కోత సరైన దశలో చేస్తే పంట ఉత్పత్తుల నాణ్యత బాగుంటుందని, మినుము, పెసర పంట 80-85 శాతం కాయలు గట్టిపడిన తర్వాత కోత చేసుకోవాలని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సజ్జావారిపాలెంలో పంట కోత అనంతరం పంట విలువల జోడింపుపై ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న లక్ష్మి మాట్లాడుతూ అపరాల పంటలో రాళ్ళు, మట్టి గడ్డలు తొలగించి గ్రేడింగ్‌చేసి, పైన పొట్లు తీసి, పప్పు విడగొట్టి పిండి తయారీ, మొలకల తయారీలాంటివి చేసి బయట మార్కెట్లో అధిక ధరకు అమ్ముకోవచ్చన్నారు. అనంతరం క్షేత్ర పరిశీలన చేశారు. కార్యక్రమంలో స్ధానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, బొడ్డువారిపాలెం పీఏసీఎస్ చైర్‌పర్సన్ డి. నాగమల్లేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు ప్రారంభం

యద్దనపూడి, మేజర్ న్యూస్ : యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఎన్.ఆర్సి.ఎస్ నిధులతో పోపూరి నరసింహరావు ఇంటి దగ్గర నుంచి పెదవల్లి వెంకటేశ్వరరావు ఇంటి వరకు 280 మీటర్ల సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతవరం గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గుదే తారక రామారావు, వంశీకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

సూర్యప్రతినిధి బాపట్ల



బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డీసీసీ కమిటీ డీఎల్‌ఆర్‌సీ బ్యాంకర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. డి సి సి, డి యల్ ఆర్ సి సమావేశాలకు బ్యాంకు మేనేజర్లు తప్పకుండా హాజరు కావాలన్నారు. 2025- 26 సంవత్సరం నకు సంబంధించి జిల్లా ప్రణాళిక డిసెంబర్ 31 నాటికి రూ. 15819.77 లక్ష్యంకాగా,ఇప్పటి వరకు రూ. 16663.34 సాధించి, 105 శాతం సాధించడం జరిగిందని లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా కలెక్టర్ కు వివాటించారు. ముఖ్యంగా వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సంఘాలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారులకు రుణాల సకాలంలో మంజూరు విషయంలో బ్యాంకులు చురుకుగా వ్యవహరించాలన్నారు. ప్రధానమంత్రి జనధన్ యోజన, పీఎంఎఫ్‌బీవై, పీఎంఈజీపీ, స్టాండ్ అప్ ఇండియా వంటి పథకాలలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలలన్నారు.



## చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలి

చుండూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు చిన్నారులు,యువతీ, యువకులు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ కు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతలన్నారు. మంగళవారం పెనుగుదురుపాడు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు వైద్య సిబ్బందితో కలిసి నివారణ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ పిహెచ్ సి పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ని పిల్లలకు మాత్రలను అందజేశారన్నారు. పిల్లలు అనారోగ్యంగా ఉన్న అందుబాటులో లేక పోయినప్పటికీ వారికి తిరిగి 24వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది అందజేస్తారన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాషన్ మోడలింగ్‌లో అవార్డు సాధించిన విద్యార్థి



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థి ఫ్యాషన్ మోడలింగ్ రంగంలో ప్రతిభ చాటుకుని ఫైనలిస్ట్ అవార్డును అందుకున్నారు. ఇటీవల విశాఖ పట్టణంలో నిర్వహించిన సైమా బ్యూటి ఎక్స్‌పోలో జరిగిన ఫ్యాషన్ మోడలింగ్ పోటీల్లో కళాశాల సి.ఎస్.ఇ ఐఓటీ విభాగానికి చెందిన నాలుగో సంవత్సరం విద్యార్థి పి. డోల్‌నాథ్ ఫైనలిస్ట్ అవార్డును సాధించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో విద్యార్థి సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరచడం గర్వకారణమన్నారు.సి.ఎస్.ఇ ఐఓటీ విభాగాధిపతి యస్. ఇంద్రనీల్ మాట్లాడుతూ పి. డోల్‌నాధ్ సాధించిన విజయం కళాశాలకు మరింత కీర్తి తెచ్చిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో సి. సుబ్బారావు (డైరెక్టర్ అక్రిడిటేషన్స్), వి. దొర నాగ సాయినాద్ (డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్), వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని పి. డోల్‌నాధ్‌ను అభినందించారు.విద్యార్థి సాధించిన ఈ విజయం కళాశాలకి గర్వకారణంగా నిలిచింది.



## పేదల ఉసురుతీస్తున్న బెల్టుషాపులు

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలంలో పదివేల మందికి పైగా గ్రానైట్ కార్మికులు ఉన్నారు. వీరికి నూలు మిల్లు, పొగాకూ కంపెనీలు కార్మికులు అదనంగా 5 వేల మంది ఉన్నారు. మండలంలోని 15 గ్రామాలలో బెల్టు షాపులు ఒక్కో గ్రామంలో 5 వరకు వెలిశాయి. మండలంలో ఉన్న ఆరు లైసెన్సులు గల వైన్ షాపుల గల యాజమాన్యాలు బాటిల్లకు 10 రూపాయల చొప్పున లాభం చూసుకొని బెల్ట్ షాపులకు నేరుగా మద్యం బాటిళు సరఫరా చేస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులు ఆ ధరకు అదనంగా మరో రూ. 40 నుండి రూ. 50 వరకు లాభంతో వినియోగదారులకు విక్రయిస్తున్నారు. ఇది ఇలా ఉండగా మార్టూరులోని వివేకానంద శ్రీ చైతన్య స్కూల్ పక్కనే ఉన్న స్థలంలో చిల్లర కోట్లుగా ఏర్పడి విచ్చలవిడిగా మద్యంతో పాటు ఖైని, గుట్కా, పాన్ పరాక్ ప్యాకెట్లను అమ్ముతున్నారు. పర్యవేక్షించాల్సిన పోలీస్ ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో ఆంతర్యం ఏమిటో అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

## చెరువును నింపాలని అర్జీ



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరులోని బాలకృష్ణ చెరువును సాగరు నీటితో నింపాలని సి.ఐ.టి.యు నాయకులు మార్టూరు ఎం.పి.డి.ఓ వై.శ్రీనివాసరావు కు అర్జీ ఇచ్చారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల దృష్ట్యా చెరువను నింపాలని సి.ఐ.టి.యు నాయకులు బత్తుల హనుమంతరావు కోరారు. చెరువును నింపితే మధ్య సీతాదేవి కాలనీ, సంపత్ నగర్, విద్యా నగర్ లో ఉన్న బోర్లకు ఉపయోగంగా ఉంటుందని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో చెరుకూరి అంజిబాబు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు కరణం లక్ష్మయ్య, బత్తుల హనుమంతరావు, ఆంజనేయులు, సూరిబాబు,శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు ఆరోగ్యం కాపాడుకోవాలి: జెసి

సూర్యప్రతినిధి, మార్కాపురం

విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం కాపాడుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు శుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి కె.రాహుల్, మార్కాపురం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మనస్సే, కనిగిరి డిప్యూటీ డిఎం హెచ్‌ఓ సుజన, ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్, రాష్ట్ర కన్సల్టెన్స్ నరేష్, గంగాధర్, ఇతర ఆరోగ్యసక సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పర్చూరులో జాబు మేళ

పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ. పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు సహకారంతో.బుధవారం పర్చూరు బస్టాండ్ ఎదురుగా ఉన్నశ్రీమతి కూనపు రెడ్డి ప్రమీల రాణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏలూరి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు రెస్యూమ్ విద్యార్హత అర్హత సర్టిఫికెట్లు ఆధార్ కార్డు. ఫార్ములా డ్రెస్సు ఇంటర్వ్యూకు హాజరుకావాలని. మరింత సమాచారం కోరకు 6302764962, 8555901198 సంప్రదించవచ్చు నని జాబ్ మేళా నిర్వాహకులు తెలిజేశారు .



## తెలుగు జాతి కీర్తి పతాక శ్రీకృష్ణదేవరాయలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశభాషలందు తెలుగు లెస్స అని ఎలుగెత్తి చాటిన మహా తేజో విరాజం శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో మనమందరం తెలుగు భాషాభివృద్ధికి పునరంకితం కావాలని సాహితీ లోకం పిలుపునిచ్చింది. స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ కళా ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తెలుగు వల్లభుని 556వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళా మిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సివిఎన్ రీడింగ్ రూమ్ కార్యదర్శి కోడూరి రాధాకృష్ణ, నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, విశ్రాంత అటవీశాఖ అధికారి గుంటూరు సత్యనారాయణ, ఓరుగంటి ప్రసాద్, మద్దులూరి వెంకట సుబ్బారావు, తదితరులుపాల్గొన్నారు





# త్రిపురాంతకేశ్వరస్వామి రథోత్సవం.. పోటెత్తిన జనం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి మహోత్సవాలు మూడు రోజులపాటు త్రిపురాంతక క్షేత్రంలో వేద పండితులచే మేళతాళాలతో అంగరంగ వైభవంగా జరిగింది. 15 రాత్రి స్వామివారికి కళ్యాణ మహోత్సవం జరిగిన వెంటనే భక్తులు లింగోద్భవ దర్శనం చేసుకున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారి క్షేత్రంలో ఈ తిరునాళ్ల మహోత్సవాన్ని మార్కాపురం జిల్లా అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామకృష్ణారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్‌బాబు, త్రిపురాంతం తహసీల్దార్ విజయభాస్కర్ దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్ దేవస్థానం పాలక మండలి సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు ఎన్నో ఏళ్ల నుంచి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచే భక్తులు కలిసిజిల్లా పోలీస్ మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు త్రిపురాంతకం సిఐ జి.అస్సాను, ఎస్ఐ శివ బసవరాజు, 250 మంది పోలీస్ సిబ్బందితో సంపూర్ణ భద్రతను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా శివరాత్రి మహోత్సవాన్ని దేవస్థానం విజయవంతం చేశారు. మూడో రోజు జరిగిన ఈ రథోత్సవం శివనామస్మరణతో పోటెత్తిన జనంతో వైభవంగా జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమానికి వైశ్య సామాజిక వర్గానికి చెందినగోళ్ళ వంశీయులు, ఇమ్మడిశెట్టి వంశీయులు సంయుక్తంగా నిర్వహించారు.









# రావణబ్రహ్మపై ముక్కంటి దర్శనం

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: శివరాత్రి మహా పండగ పర్వదినం పురస్కరించుకొని ప్రకాశం జిల్లాలో కొత్తపట్నం మండలం మడనూరు గ్రామంలో శివపార్వతుల పరిణయ మహోత్సవం జరిగిన మరుసటి రోజు ఆది దంపతులు శివపార్వతుల ఊరేగింపు గ్రామంలోని వీధుల గుండా గ్రామోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. రావణబ్రహ్మపై ఆదిదంపతులు పార్వతీ పరమేశ్వరలకు భక్తులు పసుపు కుంకుమ సారే సమర్పించి నివేదనతో మొక్కులు తీర్చుకొని స్వామి అమ్మవార్ల మంగళ హారతులు ఇచ్చి ఆది దంపతులు ప్రణమిల్లి భక్తిభావంతో పరవశించారు. మహాశివరాత్రి సందర్భంగా సోమవారం రాత్రి లింగోద్భవ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు కల్యాణాన్ని దర్శించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. శివాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ప్రత్యేక అలంకరణలతో ఆలయం శోభాయమానంగా కనిపించింది. భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతో మహాశివరాత్రి వేడుకలు అత్యంత భక్తిపూర్వకంగా సాగాయి.

## రథోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల దంపతులు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : జంట గ్రామాలైన మడనూరు, ఈతముక్కల గ్రామాల్లో రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మడునూరులోని వేంచేసి వున్న శ్రీ గణేశ్వరస్వామి రామలింగేశ్వర స్వామి గంగా పర్వత వర్ధిని జ్వాలాముఖి అమ్మవార్లను రథంపై ఉంచి రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల దంపతులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అమావాస్య కావడంతో రథోత్సవాన్ని ప్రారంభించి నిలిపి వేశారు. మరలా రథోత్సవం బుధవారం సాయంత్రం కొనసాగుతుందని తెలిపారు. ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్‌తో పాటు సుమారు 100 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వీరిలో జరుగుమల్లి, తాలూకా, మద్దిపాడు ఎస్సైలతో పాటు 80 మంది సివిల్ పోలీసులు 20 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పొందూరులో మద్యంపై తిరుగుబాటు

**పల్లెల్లో బెల్టు షాపులుపై జనాగ్రహం**

**పార్టీలకు అతీతంగా రంగంలోకి 'మద్యపాన వ్యతిరేక కమిటీ'**

**బెల్టుషాపులు నిర్వహిస్తే బెండు తీస్తామని మహిళలు హెచ్చరిక**

**గ్రామంలో మహిళలు, యువత, పెద్దలు అవగాహన ర్యాలీ**

టంగుటూరు, ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొందూరు గ్రామానికి మంచి రోజులు వచ్చాయి. మద్యం మత్తులో ఊగే పల్లెలు నేడు చైతన్యం వైపు అడుగు పడుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉన్నా...క్రింద స్థాయిలో అధికారుల తనిఖీలు లేకపోవడం, లంచాల మత్తులో యంత్రాంగం నిద్రలో జోగాడంతో నేడు పల్లెల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టకొచ్చాయి. వీధికో బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. మత్తుకు అలవాటు పడిన యువత అధిక రేట్లను సైతం పక్కన పెట్టి మత్తు కోసం అదనంగా డబ్బులు తగలేస్తున్నారు. దీంతో పల్లెల్లో యువత నిత్యం మద్యం మత్తులో ఊగే పరిస్థితి. అలాంటి పరిస్థితి నుండి పల్లె విముక్తి కోసం పార్టీలకు అతీతంగా పొందూరు గ్రామంలో 'మద్యపాన వ్యతిరేక కమిటీ' రూపాంతరం చెందింది.

పల్లెల్లో మహిళా లోకం నడుం బిగించింది. పల్లెల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే బెండు తీస్తామని రోడ్డెకి హెచ్చరించింది. మంగళవారం టంగుటూరు మండల పరిధిలోని పొందూరు గ్రామంలో పార్టీలకు అతీతంగా 'మద్యపాన వ్యతిరేక కమిటి' మద్యంపై తిరుగుబాటును ప్రారంభించింది. గ్రామ సెంటర్‌లో మహిళలు, గ్రామ పెద్దలు, టిడిపి, బిజేపి, జనసేన, సిపిఎం, ప్రజా సంఘాల నేతలు ఐక్యంగా ఉద్యమ బాట పట్టారు. పొందూరు గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కమిటీ నేతలు స్పష్టం చేశారు. పొందూరు గ్రామంలో సుమారు 4 ప్రాంతాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పల్లెల్లో మద్యం విక్రయాలు అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కూలీ నాలి చేసుకొని ఇంటికొచ్చి జీవనం సాగించే మధ్యతరగతి కుటుంబాలు మద్యానికి చిత్తు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్టు షాపుల వలన గ్రామంలో ఈజీగా మద్యం దొరుకుతుందని, దీంతో యువత మద్యానికి బానిస అవుతున్నారని తెలిపారు. పొందూరు గ్రామంలో పూర్తిగా బెల్టు షాపులను నియంత్రించాలని, లేని పక్షంలో మద్యపాన వ్యతిరేక కమిటీ జిల్లా స్థాయి ఉద్యమం చేపడుతుందని నేతలు హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కమిటి నాయకులు గ్రామ సర్పంచ్ పిల్లి కోటిలింగం, నాగేశ్వరరావు, వేసుపోగు మోజేష్, కోటేశ్వరరావు, పాటిబండ్ల ప్రభుదాసు, ఇండ్ల కోటేశ్వరరావు (పాస్టర్), సుధాకర్‌రెడ్డి, ఇండ్ల కొండయ్య, బొక్క శ్యాంసన్, తగరం కోటు, మహిళలు, యువత పాల్గొన్నారు.





## డిఎంహెచ్‌ఓగా మాధవీలత

సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మాధవీలతను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఒంగోలు జిజిహెచ్‌లో ఆర్ఎంఓగా పని చేస్తున్నారు. ప్రకాశం జిల్లా డిఎంహెచ్‌వోగా నియమించడంతో ప్రస్తుతం ప్రస్తుత డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లును గుంటూరు జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# చేనేత గర్జనను విజయవంతం చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: చేనేత న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 22న మంగళగిరిలోని నేతన్న సర్కిల్ వద్ద చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చేనేత గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ పాత రేపల్లె తాలూకాలో చేనేత సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేపల్లె రూరల్ మండలం పేటేరు గ్రామంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ కరపత్రం పంపిణీ చేస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, కౌతరపు సీతారామయ్య లు మాట్లాడుతూ వస్త్ర నాగరికతకు వన్నెతెచ్చిన చేనేత పరిశ్రమ పట్ల పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా చేనేత తీవ్ర సంక్షోభంలో ఊరుకు పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడంతో పాటు సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని, సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన 203 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని, 11 రకాల చేనేత వస్త్ర రిజర్వేషన్ యాక్ట్ ను అమలు చేయాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం అమలులో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని విడనాడాలని వారు డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారానికి, పరిశ్రమ రక్షణకై నిర్వహించ తలపెట్టిన చేనేత గర్జనలో చేనేతలు పెద్ద ఎత్తున పాల్గొని గళమెత్తాలని బాలాజీ, సత్యనారాయణ, సీతారామయ్య లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె. కోటేశ్వరరావు, గోలి వీర రాఘవయ్య,చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు శక్తి టీం అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని పరిధిలోనిశ్రీ గౌతమి డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులకు చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్‌ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎం.డి. మోయిన్ సూచనలతో నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా అపరిచిత లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు. సమస్యల సమయంలో 112, 181, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోక్సో చట్టంపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, ఈగల్ టీం సురేష్, కాలేజ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎండీ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులందరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని రైతులందరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. మంగళవారం మండలంలోని గరువుపాలెం, కూచినపూడి, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో 3600 ల్యాండ్ ఫార్మిల్లో ఈ కేవైసీ చేయనన్నట్లు రైతు సేవా కేంద్రాలలో వి ఏ ఏ లు అందుబాటులో ఉండారని రైతు సోదరులు సహకరించాలన్నారు. ప్రస్తుతం మంచుతో కూడిన వాతావరణ వలన మినుము, పెసర, 50 నుంచి 55 రోజుల దశలో ఉన్నదన్నారు. ఈ దశలో బూడిద తెగులు ఎక్కువగా ఆశించి ఉందని దీని నివారణకు ఎకరానికి 100 గ్రాముల డైఫనో కోణాజోల్ లేదా 100 మిల్లి గ్రాముల మైక్రో బ్యూటానిల్ 200 గ్రాముల నీటిలో పిచకారి చేయాలని సూచించారు. పైరును బట్టి తట్టుకునేందుకు 13-0-45 మల్టీకే ఎకరానికి ఒక కేజీ పిచ్చి కారి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాసరావు, శివకుమారి, రైతులు పాల్గొన్నారు.

## బుర్లవారిపాలెం, పిట్టువారి పాలెంలో 'పొలం పిలుస్తోంది'



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం బుర్లవారి పాలెం మరియు పిట్టువారి పాలెం గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పి. నిర్మలాదేవి పాల్గొని రైతులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ లోపు ప్రతి రైతు ఈ రబీ సీజన్‌లో వేసిన పంట వివరాలను తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుడి వద్ద నమోదు చేయించుకోవాలని కోరారు. ఇలా నమోదు చేయించుకోవడం ద్వారా ప్రకృతి వైప రీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందడానికి, అలాగే పంట కొనుగోలు (ప్రొక్యూర్మెంట్) ప్రక్రియలో రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు తమ పేరును అగ్రి స్టాక్ పోర్టల్‌లో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడి పొందవలసిందిగా సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గీతతో పాటు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పావని, రాణి పాల్గొన్నారు.



## బస్టాండ్‌లో శక్తి యాప్‌పై అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల బస్టాండ్‌లో మహిళలకు శక్తి టీం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మోయిన్‌ఆధ్వర్యంలో జరిగింది. శక్తి టీం మహిళ కానిస్టేబుల్స్ సీహెచ్ సునీత,బి. ధనలక్ష్మి మహిళలకు బస్సులు, ఆటోలలో జరుగుతున్న దొంగతనాలు, సైబర్ క్రైమ్‌లు, చైన్ స్నాచింగ్, చైల్డ్ మిస్సింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. శక్తి యాప్‌ను ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలి, అత్యవసర సమయంలో ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. అలాగే హెల్ప్‌లైన్ నంబర్లు 112, 100 మరియు సైబర్ క్రైమ్ సేవల గురించి తెలియజేసి, పిల్లలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 'నులిపురుగుల నిర్మూలనకు తల్లిదండ్రులు కృషి చేయాలి'



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కుటుంబంలోని తమ చిన్నారులకు నులిపురుగుల నిర్మూలనకు తల్లిదండ్రులు కృషి చేయాలని భట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు మండల పరిధిలో వెల్లటూరు గ్రామంలో ఆరోగ్య కేంద్ర పరిధిలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎంపీపీ లలిత కుమారి వెల్లటూరు గ్రామ సర్పంచ్ రవికుమార్ మరియు వైద్య అధికారులు డాక్టర్ అబ్రహం లింకన్ మరియు డాక్టర్ పవన్ చైతన్య లు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను అందించారు. విద్యార్థులకు ఆల్బెం డజోల్ టాబ్లెట్ 400 ఎంజి మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఈ మాత్రాల ద్వారా చాలా ప్రయోజనాలు ఉన్నాయని మంచి ఆరోగ్యం ఉంటే చదువులో రాణించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు శక్తి యాప్ ఎంతో ఉపయోగం

నగరం, మేజర్ న్యూస్: విద్యార్థులు శక్తి యాప్, శక్తి టీం, గంజాయి నిర్మూలన, ఫోక్సో చట్టాలు, ట్రాఫిక్ అవేర్‌నెస్‌పై అవగాహన కలిగివుండాలని రేపల్లె సబ్ డివిజన్ శక్తి టీం ఇన్‌చార్జి, స్థానిక ఎస్ఐ బండ్ల భార్గవ్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మంత్రిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలపట్ల లైంగిక వేధింపులేగాక, బెదిరింపుల్లో, అత్యవసర పరిస్థితుల్లో పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రేపల్లె సబ్ డివిజన్ శక్తి యాప్ టీం, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ

నగరం, మేజర్ న్యూస్: నులిపురుగులు పెరిగి మనిషి పేగుల్లో సహజీవనం చేస్తూ ఆహారం ద్వారా లభించే పోషక పదార్థాలు సేకరించటం ద్వారా రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం, ఏకాగ్రత కోల్పోవటం జరుగుతుందని ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్. జాన్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధూళిపూడి పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆయా పాఠశాలలు, కళాశాలల వద్ద విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యాధికారి జాన్ ప్రసాద్ మాట్లాడుతూ ఆహారం తినేముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, గోళ్ళు లేకుండా కత్తిరించుకోవాలని ఆయన సూచించారు. చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగు పర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జాన్‌ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సి డాక్టర్ విష్ణుప్రియ, సూపర్‌వైజర్లు జి. త్యాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు టిడిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం జరుగునున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం గం.6.00లకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణం నందు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయ కులు, కార్యకర్తల, అభిమానుల విస్తృత స్థాయి సమావేశము జరుగనున్నదని తెలిపారు. ఈ సమావేశమునకు తెలు గుదేశం పార్టీ, జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా ప్రతి ఒక్కరు హాజరు కావలసినదిగా సాయి బాబా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందిగా సాయిబాబా కోరారు.

## గుడ్ వాటర్ ఛానల్ కాల్వకు మరమతులు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం పంచాయతీ పసుమర్తి వారిపాలెం లాకల వద్ద నుండి ముంద్రేడు వరకు ఉన్న సాగు, త్రాగు, నీటి కాలువ (గుడ్ వాటర్ ఛానల్) కి పెద్ద గండి పడటంతో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధర్ రావు మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆదేశాల మేరకు నీటి సంఘ డిసీ చైర్మన్ షేక్ కరిముల్లా, డిసి వైస్ చైర్మన్ నక్కల పౌల్ రాజు మంగళవారం కాల్వకుపడిన గండిని పరిశీలించి ప్రోక్లియన్ సహాయంతో మరమత్తు నిర్వహించారు.

## రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్



అద్దంకి, మేజర్‌న్యూస్: రక్తహీనత నివారణకు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా తీసుకోవాలని మోదేపల్లి వైద్యాధికారి డాక్టర్ జగదీష్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని శంఖవరప్పాడు జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. 4833 మంది లక్ష్యం కాగా తొలి రోజు 4774 మందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, సూపర్వైజర్ సత్తార్, కన్యాకుమారి తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిల్లలు నులిపురుగులు లేకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా నులిపురుగుల మాత్రలు వేసుకోవాలని సర్పంచ్ ప్రసన్న రాజు కోరారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందని ఖాజీపాలెం గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్నరాజు చెప్పారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఖాజీపాలెం గ్రామపంచాయతీలోని మండేవారి పాలెం ఎంపీపీ పాఠశాల నందు విద్యార్థులకు నులుపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా ఒకటి నుంచి 19 ఏళ్ల మధ్య వయసు ఉన్న పిల్లలందరికీ ఉచితంగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుహానా బేగం, కే రాజా కృపానిధి, ఎం ప్రసన్న, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## బీజేపీ మైనారిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్‌కు సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ప్రకటించిన రాష్ట్ర మైనారిటీ స్టేట్ కమిటీ లో గిద్దలూరు అసెంబ్లీ చెందిన షేక్ ఖాదర్ వలి షఫీ( మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు) ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా నియమితులు అయిన సందర్బంగా పట్టణ బీజేపీ ఆఫీస్‌లో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులకు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, మారుతి ప్రసాద్, జనార్దన్, భూపని సంతోష్, వేమూరి శ్రీనివాసులు, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ భవిష్యత్తులో షేక్ ఖాదర్ వలి షఫీ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఖాదర్ వలి షఫీకి సూచించడం జరిగింది.



## శ్రీనారాయణస్వామి దేవస్థానం మహాశివరాత్రి ఆదాయం రూ.29,18,797లు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఆదాయం రూ.29,18,797లు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలో హుండీ లెక్కింపు కార్యక్రమం మహాశివరాత్రి ఉత్సవ ప్రత్యేక అధికారి బి.రమేష్ పర్యవేక్షణలో ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన హుండీల ద్వారా 16,89,755 రూపాయలు, పూజాటికెట్ల అమ్మకం ద్వారా 3,85,680 రూపాయలు, లడ్డుప్రసాదాలు విక్రయం ద్వారా 3,08,700 రూపాయలు, అన్నదాన పథకానికి 2,87,754 రూపాయలు,దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 25,116 ఉభయదాతల విరాళాలు 1,80,696 రూపాయలు, ఇతర విరాళాలు 41,096 రూపాయలు కలిపి మొత్తం 29,18,797 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఇఓ శ్రీగిరిరాజ నరసింహబాబు తెలిపారు. ఈసందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈఓ, ధర్మకర్త అన్నారు.

# శాప్‌లీగ్ 2026 జిల్లాస్థాయి చెస్ పోటీలు






బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ బాపట్ల ఆధ్వర్యంలో శాప్‌లీగ్ 2026 కార్యక్రమంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు బాపట్ల పట్టణంలో బాపట్ల రేంజర్స్ సంయుక్త సహకారంతో ఘనముగా ప్రారంభమయ్యాయి. బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ సూచనల మేరకు ఈ చెస్ పోటీలు మంగళవారం నుండి డిసెంబర్ 22 వరకు K.V.K ఇండోర్ స్టేడియం, ఉప్పరపాలెం రోడ్డు నందు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారిణి . గ్లోరియా హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ, చెస్ వంటి మేధస్సును పెంపొందించే క్రీడలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను విస్తృతంగా ప్రోత్సహిస్తూ, ప్రతి జిల్లాలో క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నదని అన్నారు. యువత చెస్‌లో ప్రతిభ కనబరచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా లోని పలు విద్యాసంస్థల నుండి విద్యార్థులు పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారు. ప్రస్తుత జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన క్రీడాకారులు డిసెంబర్ 21న తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమునందు మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాధ రెడ్డి గారు తహశీల్దార్ శ్రీమతి షేక్ సలీమా గారు ,జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి యస్.శ్రీనివాస రావు గారు,జిల్లా క్రీడా రాయబారి కుమారి అనురాధ మరియు కోచ్ లు,వివిధ పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ముగింపు



బాపట్ల, మేజర్ న్యూస్: డా.ఎన్.టి.ఆర్. వ్యవసాయ ఇంజనీ రింగ్ కళాశాల, బాపట్ల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (National Service Scheme) కొత్తపాలెం చెరుకూరు గ్రామాలలో చివరి రోజు మంగళవారం ఫైనలియర్ వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కొత్తపాలెం గ్రామ రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలపై అవగాహన కల్పించడం జిరిగింది, జాతీయ సేవా పథకం ప్రత్యేక శిభిరం ముగింపు కార్యక్రమానికి కొత్తపాలెం గ్రామ సర్పంచి పాలపత్తి సంపూర్ణమ్మ చెరుకూరు పూఁజ పాలేటి వీరయ్య ముఖ్య అతిధులుగా వచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. డి.డి. స్మిత్ ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పాలపత్తి సంపూర్ణమ్మ పాలేటి వీరయ్య మాట్లాడుతు విద్యార్థులు అందరు కూడా ఈ వారం రోజులు కొత్తపాలెం, చెరుకూరు గ్రామాల్లో చేసిన సేవా కార్యక్రమాలను తెలుసుకొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డావడి.డి. స్మిత్ మాట్లాడుతూ ఈ వారం రోజులు విద్యార్థులు అందరూ గ్రామ ప్రజలు, రైతులుతో కలిసి ఈ జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో పాల్గొన్నందుకు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుసుమ వెంకట రెడ్డిగారు, కళంసింగారెడ్డి గారు, కళాశాల బోధన శిబ్బంది చీఫా కోఆర్డినేటర్ డా॥డి. విజయ్ కుమార్, డా॥ఎన్. అశోక్ కుమార్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ కే. వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ చేయూత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమవారి పాలెం కు చెందిన కారుమూరి సతీష్ విద్యుత్ షాక్ తో చనిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మృతిని కర్మకాండలకు ఖర్చులలో భాగంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు భీమా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్‌గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కారుమూరి సతీష్ విద్యుత్ షాక్‌తో చనిపోవడం బాధాకర మన్నారు. కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోతే ఆ కుటుంబం ఎన్నో విధాల ఇబ్బం దులు ఎదుర్కో వాల్సి వస్తుందని, పేదరికంతో ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని పలువురు కొరగా ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బంద్రెడ్డి గోపి ఆదేశాలతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశా మన్నారు. ఈ కార్యక్రమంలో బంద్రెడ్డి అంకమ్మరావు, కొత్త మల్లికార్జునరావు, అక్కి శ్రీను, కోడి రెక్క రవి, బొగ్గవరపు శివ, మచ్చ కృష్ణారెడ్డి, చామర్తి సుబ్బారావు, తన్నీరు గోపి, నరాలశెట్టి నాగరాజు పాల్గొన్నారు.

## జిల్లెళ్ళమూడిలో ధాన్యాభిషేక మహోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: ధాన్యాభిషేకం ఆగమశాస్త్రం లోని ఒక నూతన ప్రక్రియ. సాధారణంగా అభిషేకం అనేది జలంతో గాని, క్షీరంతో గాని, తేనె మొదలైన ఫలరసాలతో గాని చేయటం సంప్రదాయం. జిల్లెళ్ళమూడి లోని ఈరోజు జరిగే ధాన్యాభిషేకం ఇక్కడ జరిగే నిరతాన్నదాన కార్యక్రమానికి కీలకం. జిల్లెళ్ళమూడి అనగానే ముందుగా స్ఫురించేది ఇక్కడ జరిగే నిరతాన్నదానం. ఈ మహా యజ్ఞానికి ఆద్యుడు నాన్నగారు శ్రీ బ్రహ్మాండం నాగేశ్వరరావు . తొలిరోజుల్లో జిల్లెళ్ళమూడికి వచ్చే అశేష జనానికీ గృహస్థ ధర్మాన్ని పాటిస్తూ నాన్న వారి భోజన, వసతి సౌకర్యాలు నిర్వహించేవారు. ఆ విధంగా నిర్వహించిన నాన్న గౌరవార్థం, వారిపై అభిమానంతో చుట్టుపక్కల గ్రామస్తులు తమ తొలి పంటలోని ధాన్యాన్ని అమ్మ, నాన్నకు భక్తిపూర్వకంగా సమర్పిస్తారు. ఆ ప్రక్రియ దేశం నలు మూలలా విస్తరించి అనేక వేలమంది పాల్గొంటున్న విశేష కార్యక్రమం ఈనాటి ధాన్యాభిషేక మహోత్సవం. కార్యక్రమంలో సేకరింపబడిన ధనం, ధాన్యం, బియ్యం అంతా కూడా సంవత్సరం పొడవునా అన్నపూర్ణాల యంలో జరిగే నిరతాన్నదాన కార్యక్రమంలో ఉపయోగిస్తారు. ఆ విధంగా సమాజసేవ, దైవారాధన సమ్మిళితమైన విశేష కార్యక్రమం ధాన్యాభిషేకం.



## అక్రమ విద్యుత్తుపై విజిలెన్స్ తనిఖీలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం పుల్లలచెరువు మండలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. 45 బృందాలుగా ఏర్పడిన అధికారులు 910 విద్యుత్ సర్వీసులను పరిశీలించి, అనేక కేసులు నమోదు చేశారు. మొత్తం 5,22,500 రూపాయల అపరాధ రుసుము విధించారని మార్కాపురం డివిజన్ పర్యవేక్షణ ఇంజనీర్ పి.వి.నాగేశ్వరరావు తెలిపారు. 19 మంది అధికారులు, 126 మంది సిబ్బంది, 45 బృందాలుగా విభజించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మీటర్ ఉండి విద్యుత్ చౌర్రీకి పాల్పడిన 17 మందికి 1,85,000 రూపాయలు, అనుమతి కన్నా అధిక కేటగిరీలో విద్యుత్ వాడుకున్న 27 మందికి 1,67,500 రూపాయల అపరాధ రుసుములు విధించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఇ టి.హైమావతి, ఎ.డీ.లు, ఏ.ఇ.లు, జె.ఇ.లు, ఓఎం, జె.ఎల్.ఎం.లు, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని నిరసన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వీఆర్వోలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం ముందు మండల విఆర్ఓ ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వీఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సి.ఆదిరెడ్డి అధ్యక్షత వహించారు. వీఆర్వోలు ఐక్యత వర్ధిల్లాలని, వీఆర్వోలకు పని భారాన్ని తగ్గించాలని జిల్లా విఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త వీఆర్వోల సంఘం పిలుపుమేరకు ఈనెల 17, 18, 19 తేదీల్లో గల మూడు రోజులు పాటు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. పంచాయతీ, రెవిన్యూ శాఖల మధ్య వీఆర్వోలు నలిగిపోతున్నారని ఆదిరెడ్డి ఆరోపించారు. వీఆర్వోలకు డి.డి.ఓ.లుగా తాహసిల్దార్‌లు లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రవికుమార్, సంతనూతలపాడు మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, వీఆర్వో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటస్వామి, జిల్లా మహిళా కార్యదర్శి జి. వినీల, వీఆర్వోలు దాసరి శ్రీనివాసులు, కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగంజాం మండలంలో నులిపురుగుల మాత్రల పంపిణీ







చిన్నగంజాం, మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నగంజాం మండల వ్యాప్తంగా మంగళవారం అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఒకటి నుంచి 19ఏళ్లలోపుపిల్లలు,కిశోర బాలికలకు అలెండజోల్ 400 మిల్లీగ్రాములమాత్రలను అందజేశారు. కేజీబీవీలో తహసిల్దార్ జీవిగుంటప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ మాత్రల పంపిణీలో ఎంపీడీవోకె.ధనలక్ష్మి, చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్, డాక్టర్ శ్రీ సాయి చరణ్, ఎంఈఓఅజయ్ బాబు, ప్రిన్సిపల్ సుమాంజలి తదితరులు పాల్గొన్నారు. చింతగుంపల ప్రాథమిక పాఠశాలలో సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, డాక్టర్ బి. నాగేంద్ర విద్యార్థులకు నులిపురుగుల నివారణమాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు డి వార్మింగ్ డే, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాషింగ్ పై అవగాహన కల్పించారు. ఏఎన్ఎం పద్మలత, ఆశలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. మూలగాని వారి పాలెం పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మోధవిలత, ఉపాధ్యా యురా లు కోటా కృష్ణవేణి, ఏఎన్ఎం సువర్ణలత పాల్గొన్నారు.



## నులిపురుగు మాత్రలు పంపిణీ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: అల్బెన్డ జోలె మాత్రలు తీసుకోవడం వలన మీ కడుపులో ఉన్న నులిపురుగులు నిర్మూలన జరిగి రక్తహీనత లేకుండా జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చని కూచినపూడి ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ గౌతమి తెలియజేశారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 63 పాఠశాలలో 42 అంగన్వాడీ కేంద్రాలలో ఒక గురుకుల పాఠశాల విద్యార్థులందరికీ 2 నుండి 19 మధ్య వయసు గల విద్యార్థులకు అల్బెన్డ జోలె మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతోపాటు ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పిలు, ఏ ఎస్ హెచ్ఏ లు, సూపర్వైజర్ మురళి, సాంబశివరావు, పి హెచ్ ఎన్ లక్ష్మి, హెచ్ వి మాధవి పాల్గొన్నారు.



## శాంతికాముకులై మెలగాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: రోటరీ సభ్యులు శాంతికాముకులై సేవా భావంతో మెలిగితే సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందని రోటరీ జిల్లా 3150 గవర్నర్ డా. రాంప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం వేటపాలెం రోటరీ కమ్యూనిటీ హాల్లో జరిగిన అధికార పర్యటనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి రోటరీ అధ్యక్షుడు ఏవి సురేష్ బాబు అధ్యక్షత వహించారు.రోటరీ అంటే సేవ అని, సేవా కార్యక్రమాల ద్వారానే సంఘంలో మంచి పేరు, గౌరవం సంపాదించవచ్చని గవర్నర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు రోటరీ ఒక ఉత్తమ వేదికగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన డాక్టర్ అందే మురళి వరప్ర సాద్, వడలి రాధాకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి, బండ్ల బాప య్య, పింజల శ్రీనివాసరావు, జరుబుల శ్రావణి, పోకూరు ఆకాష్, యూసుఫ్, సజ్జ పుష్పవల్లి, ఉగ్గిరాల నరసింహారా వులను ఒకేషనల్ అవార్డులతో సత్కరించారు. క్యాన్సర్ బాధితుడు గుత్తి పరమేశ్వరరావుకు సజ్జా పుష్పవల్లి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.అసిస్టెంట్ గవర్నర్ ఎన్. శ్రీనివాసరావు, రోటరీ కార్యదర్శి ఏ. చంద్రశేఖర్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి సీతారాం, ఒకేషనల్ అవార్డుల చైర్మన్ బట్ట మోహన్ రావు, సభ్యులు కారంచేటి శివరామకృష్ణ, కొత్త శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్లోరీ ఆర్ఫనేజ్ చిల్డ్రన్స్ హోమ్ మూసివేత



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గాంధీ నగరంలో ప్రభుత్వం అనుమతులు లేకుండా కొద్ది సంవత్సరాలుగా నడుస్తున్న గ్లోరీ ఆర్ఫనేజ్ చిల్డ్రన్స్ హోమ్ ను తనిఖీ చేసినట్లు అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఏ లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు సిడిపిఓ లక్ష్మీదేవి పర్యవేక్షణలో గాంధీ నగరంలోని చిల్డ్రన్స్ హోమ్ ను తనిఖీలు నిర్వహించి హోంలో ఉన్న పిల్లల గురించి వివరాలను సేకరించారు.తనిఖీలలో భాగంగా అక్కడ ఉన్నటువంటి పరిసరాలను హోమ్ లోపల ఉన్న అటువంటి పరిసరాలను పరిశీలించారు.చిల్డ్రన్స్ హోమ్ కార్యాలయంలో రికార్డులు గాని, లైసెన్స్ గాని, ఆడిట్ రిపోర్ట్, ఎటువంటి సపోర్టు డాక్యుమెంట్స్ లేవన్నారు. హోమ్ లో ఇద్దరు బాలికలతో మాట్లాడగా కొద్ది సంవత్సరాల గా ఆశ్రయం పొందుతున్నామని మేమే వంట కార్యక్రమాలు చేస్తామని చెప్పారు అన్నారు. హోం నందు బాలికలకు రక్షణ సంరక్షణ సదుపాయాలు లేవన్నారు.కనుక జె జె యాక్ట్ 2017 ప్రకారం సెక్షన్ 41 ప్రకారం రిజిస్ట్రేషన్ లేనటువంటి చిల్డ్రన్స్ హోమ్ పూర్తి స్థాయిలో క్లోజ్ చేయాలని పై అధికారులకు రిపోర్ట్ పంపిస్తున్నామన్నారు. ఎవరైనా చిల్డ్రన్స్ హోమ్ నిర్వహించాలంటే ముందుగా జై జై యాక్ట్ 2017 ప్రకారం లైసెన్స్ తీసుకోవాలన్నారు. కార్యక్రమాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు డిసీపివో, ఎల్ సి పి ఓవో, ఎసిపిఓ, ఎన్ఐపి, జి ఎం ఎస్ కే, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయమైన కోరికలు ఆమోదించి న్యాయం చేయండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యా ప్తంగా రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఆర్వోలపై పని ఒత్తిడితో విఆర్వోలు యాక్సిడెంట్లు పాలవడం,కొంతమంది ఆత్మహత్యలకు పాలవడంతో అధికారుల వైఖరిపై రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు మంగళవారం రాష్ట్రం లోని అన్ని తహసిల్దార్ కార్యాలయల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా భట్టిప్రోలు వీఆర్వోల సం ఘం మండల అధ్యక్షులు పి కాళీకృష్ణ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో జరిగే రీ సర్వేలతోపాటు, సెలవు రోజులలో కూడా వర్క్ చేయవలసి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రిసర్వే మరియు రి సర్వే గ్రామాల్లో పాసుపుస్తకాలు కరెక్ట్‌గా రైతులు అందజేయాలంటే వీఆర్వోలకు సర్వేయర్లకు కావలసిన సమయం ఇచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అధికారులు పి ఖాళీ కృష్ణ,పి వి శివరామకృష్ణ,రవి,బేగ్,లక్ష్మి, పుల్లయ్య, సురేష్, జక్రయ్య,ప్రసాద్,చిట్టి బాబు,విలేజ్ సర్వేయర్లు ఉమామహేశ్వరరావు, వెంకటేష్,స్వప్న,విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి




అద్దంకి, మేజర్‌న్యూస్: రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని చక్రాయపాలెం వెంపరాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో ఇంకా 1800 మంది గుర్తింపు సంఖ్య పొందాల్సి ఉందని తెలిపారు.ఈ సంఖ్య లేకపోతే ప్రభుత్వ పథకాలు వర్తించవని అన్నారు.ఈ పంట నమోదు ఈ నెల 20 వ తేదీ లోపు చేయించుకోవాలని తెలిపారు. మొక్కజొన్న, శనగ, మరియు వరి సాగు చేసిన రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలంటే ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. త్వరలోనే శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని , రైతులు తక్కువ ధరకు అమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసన్న, శివాని, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు బహుకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్ పాండురంగాపురం జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులకు, మరుప్రోలు వారి పాలెం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ విద్యార్థులకు, పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని దీవెన ఫౌండేషన్ చైర్మన్ అమర్నాథ్ అన్నారు.మండలంలోని పాండురంగపురం జడ్పీహెచ్ హైస్కూల్ నందు, మరుపురోలు వారి పాలెం హై స్కూల్ నందు 10వ తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థిని విద్యార్థులకు దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ ప్యాడ్లు, పెన్నులను బహుకరించిన ఫౌండేషన్ చైర్మన్ శీలం అమర్నాథ్. ప్రతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ, విద్యార్థులకు అండగా నిలవడం జరుగుతుంది. అలాగే నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గుర్తించి పదవ తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బహుకరిస్తున్నట్లు దీవెన ఫౌండేషన్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ సామ్యూల్, బ్రదర్ థామస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మత్తు కలిగించే పదార్థాలకు దూరంగా ఉండాలి

వేమూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పాఠశాలల విద్యార్థులు మత్తుపదార్థాలు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు పట్ల శ్రద్ధ పెంపొందించుకోవాలని వేమూరు ఎస్ఐ జి శ్రీనివాసరావు తెలియజేశారు.మంగళవారం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో డ్రగ్ ఎవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ముత్తు పదార్థాలకు అలవాటు పడి విద్యార్థులు తన భావితరాల భవిష్యత్తును చేసుకుంటున్నారని దీనిపై అవగాహన కలిగి ఉండి మత్తుపదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ,ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

అద్దంకి, మేజర్‌న్యూస్: నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వాడాలని గాజులపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ జయసింహ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు వినియోగించాలన్నారు. రక్తహీనత నివారణకు ఈ మాత్రలు తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా కాకాని పాలెం అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో సింగరకొండ వద్ద గల గురుకుల పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో డాక్టర్ ప్రణయ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## అయినముక్కలో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయినముక్క గ్రామంలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తుంది.కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగులో ఉన్న జొన్న పంటలను సందర్శించడం జరిగింది. రబీలో సాగు చేసిన పంటలను ఈ నెల 20వ తేదీ లోపల అందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు యాప్ అవగాహన కల్పించి రైతు ఈ కేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఎం.శివ శైలజ, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# విజయాలకు కేరాఫ్ శ్రీసరస్వతి విద్యాసంస్థలు

**జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థులు అద్భుత ఫలితాలు**

**అభినందనలు తెలియజేసిన కళాశాల యాజమాన్యం**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ బృందం కృషి, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రతీ ఏడాది శ్రీసరస్వతి విద్యా సంస్థలు విజయాలకు కేరాఫ్‌కు నిలిస్తున్నాయని అధినేత ఏ.వి రమణారెడ్డి అన్నారు. మంగళవారం విడుదల అయిన జేఈఈ మెయిన్స్‌లో–2026 పరీక్షా ఫలితాల్లో శ్రీసరస్వతి విద్యా సంస్థల ప్రభంజనం సృష్టించాయి. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో ప్రకాశం జిల్లాలో 99.56 శాతంతో టాప్‌లో నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత ఏ.వి రమణారెడ్డి, డైరెక్టర్లు ఏ.గణేష్ రెడ్డి, ఏ. గంగా శంకర్‌రెడ్డి, డీఎన్స్, అధ్యాపకులు అభినందించారు. వై. రిషిత్ కుమార్ రెడ్డి 99.56 శాతం, ఎం. వెంకట విష్ణు 98.28శాతం, యల్. వెంకటేశ్వరెడ్డి 97.82 శాతం, కె.అవినాష్‌రెడ్డి 97.37 శాతం సాధించారు. 90 పర్సంటైల్ పైన సాధించిన మా విద్యార్థులు 91 మంది, 85 పర్సంటైల్ పైన 47మంది, 80 పర్సంటైల్ పైన 77మంది విద్యార్థులు అద్భుత ప్రతిభకను కనబర్చారు. జేఈఈ అడ్వాన్స్ –2026కు క్వాలిపైకు అవకాశం ఉన్న విద్యార్థులు 165మంది ఉన్నారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ ఎ.వి రమణారెడ్డి మాట్లాడుతూ నిరంతర సాధన, నిపుణులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, సిస్టమాటిక్ ప్రాక్టీస్ టెస్టులు మరియు క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే ఈవిజయం సాధ్యమైందన్నారు. ఆలిండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకు రావడానికి సహకరించిన మా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషు లకు ఈ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన మా డైరెక్టర్లు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైనమాస్కూలు యాజమాన్యములకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల రైల్వే గేట్ స్థానంలో అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతి రేకించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం రైల్వే అధికారులు మంగళవారం గ్రామస్తులతో చర్చించారు. ఈ విషయాన్ని ముందు రోజే తెలుసుకున్న చాగొల్లు, చాకిచర్ల, పెద్దపట్టపు పాలెం, సుబ్బరాయుడుసత్రం గ్రామ ప్రజలు రైల్వే గేటు వద్దకు చేరుకున్నారు. దీంతో మండల తహసిల్దార్ టి.శ్రీనివాసరావుతోపాటు స్థానిక ఎస్సై సుబ్బారావు అక్కడికి వెళ్లారు.ప్రజలతో చర్చలు జరిపారు. అండర్ బ్రిడ్జికి బదులు ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరారు. దీంతో రైల్వే గేటు మూసివేతను తాత్కాలికంగా ఆపుతామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్యను సద్వినియోగం చేసుకోవాలి




పంగులూరు, మేజర్‌న్యూస్: రైతులకు చరవాణిలోనే వ్యవసాయ అవసరాలకు కావలసిన పరికరా లను బుక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం విశిష్ట గుర్తింపు సంఖ్య పేరిట ప్రవేశపెట్టిందని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నమల్లవరం మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్తో మందుల పిచికారీ కోసం, ట్రాక్టర్లు, వరి, కందికోత మిషన్లను చరవా ణిలో బుక్ చేసుకుంటే నేరుగా పొలం వద్దకు వస్తా రని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రబీలో సాగుచేసిన పంట లను పంట నమోదు చేసుకోవాలని ,రైతులు రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేని పక్షములో పీఎం కిసాన్ డబ్బులు ఆగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వినయ్ కుమార్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మాదక ద్రవ్యాలను అరికట్టాలి: డివైఎఫ్ఐ

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మాఫియా ఆగడాలు రోజు రోజుకు పెరుగుతున్న దీని పై ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారూ, డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ నిర్వహించి యువతను రక్షించుకుంటామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఏదో ఒకచోట గంజాయి మాఫియా దాడులు జరుగుతున్నాయి. ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం ఇప్పుడు చేస్తున్న కృషి సరిపోదు అన్నారు. డ్రగ్స్ గంజాయి మాఫియా ముఠా తమ లాభాలు కోసం పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు గంజాయి చాక్లెట్స్ రూపంలో అలవాటు చేసి పాడుచేస్తున్నారని ఆరోపించారు. టినేజ్ యువతే లక్ష్యంగా మాఫియా ముఠా పని చేస్తుందని అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీర స్వామి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య, జిల్లా నాయకులు పి.కిరణ్, కె.వంశీధర్, మోహన్, నెహమ్మత్, అనిల్, కిరణ్, ప్రసన్న, కెనవీన్ తదితరులు పాల్గొన్నారు.




# అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు ఇవ్వాలని నిరసన దీక్ష



పంగులూరు, మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం లో సాగు ఖర్చులకు ఇచ్చే 20 వేల రూపాయలు కౌలు రైతులకు ఇవ్వాలని కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా కమిటీ నాయకులు బెజ్జం రమేష్ బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం పంగులూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సహాయానికి రాష్ట్ర ప్రభుత్వం 14000 కలిపి మొత్తం 20 వేల రూపాయలు పెట్టుబడి సహాయాన్ని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో జమ చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని, కూటమి ప్రభుత్వం ఇప్పటికి రెండు విడతలుగా 5 వేల రూపాయల చొప్పున విడుదల చేసిందని, మూడో విడత 4000 రూపాయలు ఫిబ్రవరిలో ఇస్తామని ప్రకటించారని రమేష్ బాబు అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయంలో అధికంగా కౌలు రైతులు ఉన్నారని, అందులో సొంత భూమి లేకుండా, కౌలు వ్యవసాయం చేసే రైతులు ఎక్కువమంది ఉన్నారని చెప్పారు. వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టేది కౌలు రైతులే కానీ పెట్టుబడి సహాయం మాత్రం వారికి అందటం లేదని, పట్టా భూమి ఆధారంగా పెట్టుబడి సాయం ఇస్తున్నారని రమేష్ బాబు అన్నారు. వాస్తవ సాగు రైతులను ప్రభుత్వం గుర్తించడం లేదని కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను అసలు గుర్తించటం లేదని రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మీటింగ్లు ,సమీక్షలు తప్ప కౌలు రైతులకు పంట రుణాలు పెంచడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపట్లేదు అన్నారు. కౌలు రైతులందరూ ప్రైవేటు వ్యాపారుల మీద ఆధారపడి కౌలు దోపిడీ, వడ్డీ దోపిడీ, మార్కెట్ దోపిడీలకు ఎదుర్కొని, చివరకు దిక్కుతోచక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఈనెల 23 24 తేదీల్లో జరిగే నిరసన దీక్షలో కౌలు రైతులందరూ పాల్గొని, జయప్రదం చేయాలని రమేష్ బాబు కోరారు.




## మొదటి బ్యాచ్‌లోనే జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఎస్ఎన్ ప్రభంజనం

**విద్యార్థులను అభినందిన కళాశాల యాజమాన్యం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం సాయంత్రం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2026 మొదటి షిఫ్ట్ ఫలితాల్లో ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాలలో జెఈఈ మెయిన్స్ మొదలు పెట్టిన మొదటి బ్యాచ్ ఫస్ట్ అటెంప్ట్‌లో బి. స్రవంత్ అశోక్ ఓపెన్ క్యాటగిరిలో 97.28 పర్సెటైల్ సాధించి ప్రకాశం జిల్లాకు గర్వకారణంగా నిలిచారని ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ ఎల్లటూరి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అలాగే మరో ఐదుగురు విద్యార్థులు 90 పర్సంటైల్ సాధించినట్లు పేర్కొన్నారు. రాసిన 40 మందిలో 17 మంది జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాదించారు. రానున్న కాలంలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టి సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నుండి జేఈఈ మెయిన్స్ పరీక్షల నిమిత్తం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వై శివానందరెడ్డి, డీన్ జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, మధు, చెంచిరెడ్డి, రాజేష్ తదితరులు అభినందించారు.

## తౌషిక్ మరణంపై నిజాలు నిగ్గు తేల్చాలి

**త్రీ మెన్ విచారణ కమిటీని నియమించిన కలెక్టర్ రాజాబాబు**

**దళిత నేత నీలం నాగేంద్ర వెల్లడి**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : శింగరాయకొండ చైతన్య నవోదయ స్కూల్‌లో సైయద్ తౌషిక్ మరణించిన ఘటనపై దళిత సంఘాల ఆందోళనతో జిల్లా కలెక్టర్ రాజబాబు విచారణ కమిటీని నియమించినట్లు దళిత నేత నీలం నాగేంద్రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు తౌషిక్ బంధువులు ఆందోళనతో ఉన్నతాధికారులు స్పందించారు. రెండు గంటలపాడు రాస్తారోకో నిర్వహించిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవపోవటంతో దళిత నేత నీలం నాగేంద్రం జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు ఒంగోలు డిస్పీ రాయపాటి శ్రీనివాసరావుకు ఫోన్ చేసి బాధితులు వద్దకు పిలిపించారు. తరువాత కలెక్టరేట్‌లో జరిగిన చర్చల్లో తౌషిక్ కేస్ నుండి విచారణ అధికారిగా శింగరాయకొండ యస్ఐ మహేంద్రను తప్పించి వేరే యస్ఐని నియమిస్తామని ఒంగోలు డీస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. అంతట దళిత నేత నీలం నాగేంద్రం పోలీస్ విచారణపై తమకు నమ్మకం లేనందున ప్రత్యామ్న్యాయంగా విచారణ కమిటీని నియమించాలి డిమాండ్ చేశారు. దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్ మేరకు జిల్లా కలెక్టర్ రాజబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శింగరాయకొండ తసీల్దార్లతో త్రీ మెన్ కమిటీని నియమించారు. నాలుగు రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ త్రీ మెన్ కమిటీని ఆదేశించారు అని దళిత నేత నీలం నాగేంద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

